RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

News from the Unreached

AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :75 | హైదరాబాద్ | బుధవారం, ఏప్రిల్ 02, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

## హెచ్‌సీయూ భూముల వివాదం..

# మంత్రులతో సీఎం రేవంత్



- హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం
- రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది.
- కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది.
- యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు

**హైదరాబాద్**

మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు. ఈ భేటీకి భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క హాజరయ్యారు. హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం. కాగా, హెచ్‌సీయూలో ఉద్రికత్త నెలకొంది. యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములకు సంబంధించి మొదలైన వివాదం క్రమంగా ముదురుతోంది. భూములు తమవంటే తమవేనంటూ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) వేర్వేరు వాదనలు వినిపిస్తూ 'ప్రకటనల యుద్ధానికి' తెరలేపాయి. మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. విపక్షాలు వారి పోరాటానికి మద్దతు పలకడమే కాకుండా, ప్రభుత్వ వైఖరిపై విరుచుకు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది. అయితే ఆ కంపెనీకి సామర్థ్యం లేద ని, కంపెనీ బోగస్ అని ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆ కేటాయింపుల్ని



## 10 లక్షల మందితో..

# రజతోత్సవ సభ

కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహాసభ.. కేసీఆర్

సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేసం

154 ఎకరాల్లో సభా ప్రాంగణం

అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే.. ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత.

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు.



## రాజకీయాలు నాకు ఫుల్‌టైం జాబ్ కాదు

- సీఎం యోగి ఆదిత్యనాథ్
- భవిష్యత్తులో యోగి దేశ ప్రధాని అవుతారని వినిపిస్తున్న ఊహాగానాలకు ఆయన చెక్ పెట్టేశారు
- ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలకు సేవ చేయడమే తన ప్రాథమిక బాద్యత
- రాజకీయాలు తనకు ఫుల్‌టైం ఉద్యోగం కాదు
- వ్యక్తిగతంగా తాను ఒక సాధువు
- రాజకీయాల్లో టైం ఫ్రేమ్ ఏమీ లేదు

# ఇంకా ఉంది

## బీజేపీ ఛీఫ్ విషయంలో..ఆచి తూచి అడుగులా...



- చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది
- ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయింది
- ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చు
- బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్

**హైదరాబాద్**

వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ స్టేట్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ రథసారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు సైలెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట హైకమాండ్. తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన నేతలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్..ఇలా రకరకాల ఈక్వేషన్స్‌తో -



## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు!

- ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం
- వారం రోజుల్లో రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు
- 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభం



## లోక్‌సభకు వక్ఫ్ బిల్లు.. బీజేపీ ఎంపీలకు విప్

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన బీజేపీ
- బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ
- వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టనున్నారు
- బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

సీఎం రేవంత్ రెడ్డి మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు..

పేదలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం..

కరీంనగర్లో తాగునీటికి డోకా లేదు..సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు..

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీపథకానికి శ్రీకారం.



**కరీంనగర్**

పేదలకు సన్న బియ్యం పంపిణీ..భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని

# సంపాదకీయం

## కులదురహంకారానికి సమిధలు..

మహిళలపై జరుగుతోన్న హింస ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఎత్తున సాగుతోన్న మానవ హక్కుల ఉల్లంఘన అంటోంది ఐక్యరాజ్య సమితి. ప్రతి పదకొండు నిమిషాలకు ఓ మహిళ లేదా బాలిక మరణం ఆమె సన్నిహితుల చేతుల్లోనే జరుగుతోం దంటున్నాయి ఐరాస నివేదికలు. మహిళలపై అనేక రూపాల్లో జరిగే హింసలో అంతగా చర్చకు రానిది మాతృత్వ హింస. భారతదేశంలో అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు ఆందోళనకర స్థాయికి పెరిగాయి. దీనివల్ల గౌరవప్రదమైన మాతృత్వ హక్కు ప్రమాదంలో పడుతున్నది.మద్రాసు ఐఐటి జరిపిన ఒక పరిశోధన ప్రకారం ప్రయివేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ ప్రసవాలు 40.9శాతం నుండి 47.4 శాతానికి 6.5శాతం పెరిగాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం అసోం,ఒడిశా,తెలంగాణ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని ప్రయివేటు ఆసుపత్రులలో ఇవి 70శాతాన్ని మించిపోయాయి. సిజేరియన్ ప్రాణ రక్షక చికిత్స,కానీ అనవసరపు సిజేరియన్ వల్ల తల్లీబిడ్డలకు పలు సమస్యలు ఎదురవు తాయి.రక్తం కోల్పో వడం,ఇన్ఫెక్షన్, కోలుకోవ డానికి ఎక్కువ రోజులు పట్టడం,బిడ్డలకు పాలివ్వడంలో ఆలస్యం, తర్వాత గర్భధారణలో సమస్యలు ఉంటవి.ప్రతి వైద్యశాలలో గోడెదెద సిజేరియన్ ప్రసవాల శాతాన్ని నోటీసు బోర్డుపై ప్రదర్శించాలన్న నిబంధన విధిస్తే ఈ అంశంపై గర్భవతి విజ్ఞతతో కూడిన నిర్ణయం తీసుకొనే అవకాశం కలుగుతుంది. అయితే మహిళలపై భౌతికంగానే కాదు ఆన్‌లైన్‌లోనూ వేధింపులు పెరుగుతున్నాయి.కట్టు,బొట్టు,నడత అన్నింటినీ జడ్జ్ చేస్తూ ట్రోలింగ్ చేస్తున్నారు.ఈ తరహా వేధింపులు స్త్రీలను మానసికంగా కుంగదీస్తూ, కొన్నిసార్లు చావు అంచుల వరకూ తీసుకెళ్తున్నాయి.కృత్రిమ మేధస్సు (ఎఐ)ను కూడా మహిళలను వేధించేందుకు దుర్వినియోగం చేస్తున్నారు.ఇందుకు డీప్‌ఫేక్ ట్రెండ్ ఒక ఉదాహరణ. నగ్న చిత్రాలతో వేధింపులు ఎక్కువ కావటం వల్ల మహిళలు, ముఖ్యంగా బాలికలు, ఆత్మహత్య చేసుకుంటున్న ఉదంతాలు పెరుగుతున్నాయి.భారతదేశంలోని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆర్థిక నేరాలతో పాటు నగ్నచిత్ర వేధింపులపై కూడా మరింత దృష్టి పెట్టాలి. సోషల్ మీడియాను ఒక సాధనంగా వాడుకుంటూ మహిళలను రాజకీయాల నుంచి దూరం చేయాలనే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. అజ్ఞాతంగా కామెంట్ చేయగలిగే అవకాశం ఉండటంతో,ట్రోలర్లు ధైర్యంగా ఎలాపడితే అలా రాస్తున్నారు.మహిళల గురించి రాసేప్పుడు ఈ ధైర్యం ఇంకా ఎక్కువ ప్రదర్శిస్తున్నారు.తరతరాలుగా ముదిరిపోయిన పురుషాధిక్యత ధోరణే ఇందుకు కారణం.ఈ ధోరణికి అడ్డుకట్ట వేయకపోతే మహిళలు ప్రజా క్షేత్రంలోకి,పరిపాలనా రంగంలోకి రావడానికి వెనుకడతారు.దీనికి అడ్డుకట్ట పడాలంటే ట్రోలర్స్,ఫేక్ ఖాతాదారుల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో యువత తమ జీవిత భాగస్వామిని స్వేచ్ఛగా ఎంపిక చేసుకునే హక్కును హరించారు. కులం లేదా ఆస్తి కారణంగా ప్రేమ వివాహాల విషయంలో మోసం చేసినా నేరంగా పరిగణించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. లవ్ జిహాద్ పేరిట మతాంతర వివాహాలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు. ఉత్తరప్రదేశ్‌తో పాటు దేశంలో,మన రాష్ట్రంలో కూడా కులదురహంకార హత్యలు పెరిగాయి. కుల,మత ఉన్మాదాలు వ్యాప్తి చెందుతున్నాయి. స్త్రీలపై లైంగికదాడులు,హింస పెరుగుతున్నాయి.దాంతో ఆడపిల్లల చదువుకు,ఉపాధికి ఆటంకాలు వస్తున్నాయి. యునెస్కో ప్రకారం ఆడపిల్లలు చదువును మానేయడానికి ముఖ్యమైన కారణం హింస అని చెప్పింది.ఆడపిల్లలు చదువుకోవడానికి మంచి విద్యావ్యవస్థ,భద్రత అవసరం.రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు, అమానుషాలు, దాడులు, దౌర్జన్యాలు ప్రతి ఒక్కరి మనసును కదిలించేలా ఉన్నాయి.కారణాలు కులాలు, ప్రాంతాలు పాత్రలు వేరైనా ఈ దారుణ దృశ్యాలన్నింటిలోను బాలికలు,మహిళలే సమిధలు కావడం విషాదం. పురుష దురహంకారము, కుల క్రౌర్యమూ వేయి చేతులు చాచి అమాయక మహిళలను బలితీసు కోవడం నాగరిక సమాజం సిగ్గుతో తలదించు కోవాల్సిన చర్య. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ఖండనలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితం కావడం బాధ్యతారాహిత్యానికి, రాజకీయ చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. అపురూపంగా చూసుకోవాల్సిన ఆడపిల్లలు, మహిళల ప్రాణాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి, పురుషాహంకారానికి,కుల దురహంకారానికి గాల్లో దీపాల్లా కొండెక్కిపోతున్నాయి.సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుచుకుతినే లోకుల మధ్య ఒంటరైంది మాత్రం ఒక మహిళే. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న యువతకు ముఖ్యంగా మహిళలకు ఎదురయ్యే కష్టనష్టాలు, చేదు అనుభవాలు ఎన్నెన్నో?! తక్కువ కులాల వారిని పెళ్లాడిన అమ్మాయిలకు మన రాష్ట్రంలోనూ ఈ భూమ్మీద నూకలు చెల్లిపోతున్నాయి. కని,పెంచి, పెద్దచేసిన అమ్మానాన్నలే కుటుంబ గౌరవం పేరిట ప్రాణాలు హరించడం కలవరపెడుతోంది. సామాజిక అసహనం ఇప్పటికే మన రాష్ట్రంలో ఎంతలా విభ్రాంతి కలిగించే స్థాయిలో వుందో తెలుస్తోంది. ఇక్కడ కూడా మొదటగా బలవుతోంది మహిళలే. పరువు పేరిట కుల దురహంకారంతో మహిళలను మట్టి చేసే సంస్కృతి ఉత్తరాదికే పరిమితమని ఎవరైనా భావిస్తుంటే ఈ దారుణ ఉదంతాలు వారికి కనువిప్పు కల్గించాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో పరువుహత్యలపై జరిగే క్రతువును ఖండించ దానికి ప్రజాప్రతినిధులు సైతం ముందుకు రారు. ఓట్లకోసం చూసీ చూడనట్టు నటిస్తుంటారు.మన రాష్ట్రంలో ఈ విషయంలో ఏవైనా భిన్న పరిస్థితులున్నాయా? అని ప్రశ్నించుకుంటే ఒళ్లు గగుర్పొడిచే సమాధానమే లభి స్తుంది. మహిళా సంఘాలు,అభ్యుదయకాముక శక్తులు అరచిగీపెట్టినా,పార్లమెంటులో చర్చ లేవదీసినా ప్రయోజనం స్వల్పం.వామపక్షాలు మరీ ముఖ్యంగా సీపీఐ(ఎం) మినహా మరెవరూ ఈ సమస్య పరిష్కారానికి,చర్చకు,చట్టరూపకల్పనకు కదలడం లేదు.గొంతు విప్పడం లేదు.ప్రస్తుతం కుల రాజకీయాలు క్రియాశీలమౌతున్న మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు పెరిగిపోతున్నాయి. కులాంతర వివాహాలకు యువతీ యువకులు ముందుకు రావడం సంతోషకరం. అయితే అలాంటి పెళ్లిళ్ల ఎలాంటి అభ్యంతరాలు లేకుండా నిలదొక్కుకోవాలంటే దళితులు, ఇతర కిందికులాల ఆర్థిక స్థితిలోనూ మార్పు రావాలి. ప్రభుత్వాలు ఇందుకు పూనుకోవాలి. పూనుకొనేలా చేసే ఉద్యమాలు రావాలి. కులదురహంకారంతో జరిగే హత్యలను అరికట్టడంపై మన ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించాలి. సెక్సువల్ అఫెన్సివ్ యాక్ట్-2012, క్రిమినల్ లా అమండ్ మెంట్ యాక్ట్-2013,నిర్భయ చట్టం-2013,పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013, లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ చట్టం-2012, బాల్య వివాహ నిరోధక చట్టం-2006, ఇలా ఎన్నో చట్టాలు.అయితే ఇవన్నీ ప్రభావవంతంగా పనిచేస్తున్నాయా? రాజ్యాంగం మత విశ్వాసాల ఆధారంగానే స్త్రీలకు పర్సనల్ లా హక్కులు కల్పించింది. పిత్స్వామ్యం,మతం,ఆచార వ్యవహారాలు, సంస్కృతి రూపంలో మహిళల పట్ల అమలవుతున్న వివక్షను కాదని స్త్రీలకు సమానత్వ హక్కులను కల్పించలేకపోయింది.వీటన్నిటికీ లోబడే చట్టాల రూపకల్పన జరుగు తోంది.అందుకనే గృహహింస నుండి రక్షణ చట్టం మొదలు నిర్భయా చట్టం దాకా ఎన్ని చట్టాలు చేసినా వివక్షను తొలగించలేక పోతున్నాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాతా శిశు సంక్షేమ పథకాల నుండి బేటీ పడావ్-బేటీ బచావ్ దాకా చట్టాల,పథకాల అమలులో ఎంతవరకు చిత్త శుద్ధి ఉన్నది, ఇవన్నీ మహిళలకు అందుబాటులో ఉన్నాయా? అన్నది కూడా ప్రశ్నార్థకమే.

# ఋతువులు పూర్వాపరాలు

వివిధ కాలాలలో వాతావరణంలో ఏర్పడే మార్పులను బట్టి భారతావనిలో సంవత్సరమును ఆరు ఋతువులుగా విభజించారు. రెండేసి నెలల చొప్పున వసంతం, గ్రీష్మం, వర్షం, శరత్తు, హేమంతం, శిశిరం అని సంవత్సరకాలాన్ని ఆరు ఋతువులుగా విభజించారు.

నిజానికి వేద వ్మాయంలో ప్రాచీనమైన ఋగ్వేదంలో ఆరు ఋతువుల ప్రస్తావన లేదు. ఋగ్వేదంలోని పదవ మండలం లోని పురుష సూక్తంలో ఋతువుల పేర్లు కనిపించే ఈ శ్లోకం చూడండి: "యత్ పురుషేణ హవిషా, దేవా యజ్ఞమతన్వత, వసంతో అస్యాసీద్ ఆజ్యం గ్రీష్మ ఇధ్మః శరద్ హవి" (ఋగ్వేదం10.90.6). పురుషుడే హవిస్సుగా దేవతలు చేసే సమస్త సృష్టి అనే యజ్ఞంలో వసంతం ఆజ్యం అయితే, గ్రీష్మం ఇంధనం, శరత్తు హవి. వసంతం, గ్రీష్మం, శరత్తు ఈ మూడు ఋతువుల పేర్లు తప్ప ఋగ్వేదంలో ఇతర ఋతువుల ప్రస్తావన కనిపించదు. కృష్ణ యజుర్వేదంలో కనిపించే ఈ కింది శ్లోకంలో పంచభూతాలవలే సంవత్సరంలో ఋతువులు కూడా అయిదు అన్న వివరణ కనిపిస్తుంది. "పంచ వా ఋతవః సంవత్సరస్ ఋతుష్వేవ సంవత్సరే ప్రతి తిష్ఠంతి" (యజుర్వేద 7.3.8). కృష్ణ యజుర్వేదానికే సంబంధించిన తైత్తిరీయ బ్రాహ్మణంలో అయిదు ఋతువుల వివరాలతో సంవత్సరాన్ని పక్షితో పోల్చుతూ చేసిన ఈ అందమైన వర్ణన ఉంది:

"తస్య తే వసంతః శిరఃబీ గ్రీష్మో దక్షిణః పక్షః ? వర్షాః పుచ్ఛంబీ శరద్ ఉత్తరః పక్షఃబీ హేమంతో మధ్యం"? (తై. బ్రా. 3.10.4.1). సంవత్సరమనే పక్షికి వసంతం శిరస్సు అయితే, గ్రీష్మం కుడి రెక్కబీ వర్షం తోకబీ శరత్తు ఎడమ రెక్కబీ హేమంతం మధ్యభాగం. అంటే, ఋగ్వేదలోని మూడు ఋతువులకు వర్ష ఋతువు, హేమంత ఋతువు ఈ కాలానికి జత చేయబడ్డాయి. ఆరు ఋతువుల ప్రస్తావన మనకు తెలిసినంత వరకూ తైత్తిరీయ సంహితంలో (తైత్తిరీయ సంహితం, తైత్తిరీయ బ్రాహ్మణం తరువాతి కాలంలో వెలువడింది) మొదటి సారి కనిపిస్తుంది. "మధుశ్చ మాధవశ్చ వాసంతికా వృతూ శుక్రశ్చ శుచిశ్చ గ్రైష్మో వృతూ నభశ్చ నభస్యశ్చ వార్షికా వృతూ ఇషశ్చోర్జశ్చ శారదా వృతూ సహశ్చ సహస్యశ్చ హైమంతికా వృతూ తపశ్చ తపస్యశ్చ శైశిరా వృతూ" (తైత్తిరీయ సంహత 4-4-11). మధు మాధవ



మాసాలు వసంత ఋతువు. శుక్రము శుచి మాసాలు గ్రీష్మర్తువు. నభము, నభస్యము, వర్షర్తువు, ఇషము, ఊర్జము శరదృతువు. సహము, సహస్యము హైమంతిక ఋతువు. తపము, తపస్యము శైశిర ఋతువు. మనం ఇప్పుడు చెప్పుకొనే చైత్రం, వైశాఖం అన్న 12 మాసాల పేర్లు అప్పటికింకా ప్రాచుర్యంలోకి రాలేదు. వాటికి మారుగా, మధు, మాధవ, శుక్ర, శుచి, ఇషము, ఊర్జ, సహ, సహస్య, తప, తపస్య అన్న పేర్లు ఇక్కడ కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాడే చైత్రం, వైశాఖం అన్న పేర్లు నక్షత్రాలకు సంబంధించినవి. నక్షత్రాల ఆధారంగా చంద్రుని గమనాన్ని పరిశీలిస్తే చంద్రుడు ఒక నక్షత్ర కూటమి నుండి బయలు దేరి మళ్ళీ అదే నక్షత్ర కూటమిని చేరుకోవ డానికి దాదాపు 27రోజులు పడుతుందని తెలుస్తుంది. దీన్ని నాక్షత్రిక మాసం అంటారు. ఈ 27 రోజుల్లో చంద్రుడు దాటే ఒక్కొక్క నక్షత్ర కూటమికి ఒక్కో పేరు చొప్పున అశ్వని, భరణి మొదలైన 27 నక్షత్రాల పేర్లు ఏర్పాటు చేసారు. ఆపైన, ప్రతి మాసంలో నిండు పున్నమ నాడు చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రపు వృద్ధి రూపమే ఆ మాసానికి పేరుగా ఇవ్వడం మొదలు పెట్టారు. ఆ రకంగా చిత్త నక్షత్రంలో పౌర్ణమి వస్తే ఆ మాసం చైత్ర మాసంగా, అలాగే, విశాఖ నక్షత్రంలో పౌర్ణమి వస్తే వైశాఖంగా పిలువ బడింది. ఇదే విధంగా సూర్యునికి సంబంధించిన సంవత్సర కాలాన్ని 27 భాగాలుగా విభజన చేసి వాటిని కార్తెలు అని అన్నారు. ఒక్కో నక్షత్ర కూటమిలో సూర్యుడు దాదాపు 2 వారాల పాటు ఉంటాడు కాబట్టి ఒక్కో కార్తె సుమారుగా 13 రోజులు ఉంటుంది. అశ్వని కార్తె మొదలు రేవతీ కార్తె వరకూ సాగే ఈ కార్తెల విభజన వ్యవసాయ దారులకు చాలా ఉపయోగకరం. భారత దేశంలో ఆచరణలో ఉన్నవి ఆరు ఋతువులు.

వసంత ఋతువు: చైత్రం, వైశాఖం

సుమారు 20-30 డిగ్రీల ఉష్ణోగ్రతబీ చెట్లు చిగురించి పూవులు పూస్తాయి. వివాహాల కాలం ,ఉగాది, శ్రీరామ నవమి, వైశాఖి, హనుమజ్జయంతిబీ గ్రీష్మ ఋతువు: జ్యేష్టం, ఆషాఢం బాగా వేడిగా ఉండి 40 డిగ్రీల ఉష్ణోగ్రత, ఎండలు మెండుగా ఉంటాయి. వట పూర్ణిమ, రధాయాత్ర, గురు పూర్ణిమబీ వర్ష ఋతువు: శ్రావణం, భాద్రపదం చాలా వేడిగా ఉండి అత్యధిక తేమ కలిగి భారీ వర్షాలు కురుస్తాయి. రక్షా బంధన్, శ్రీకృష్ణ జన్మాష్టమి,వినాయక చవితి, ???. శరదృతువు: ఆశ్వయుజం, కార్తీకం. తక్కువ ఉష్ణోగ్రత, దసరా నవరాత్రి, విజయ దశమి, దీపావళి, శరద్ పూర్ణిమ బిహు, కార్తీక పౌర్ణమిబీ హేమంత ఋతువు: మార్గశిరం, పుష్యం. చాలా తక్కువ

ఉష్ణోగ్రతలు (20-25) మంచు కురిసి, చల్లగా నుండు కాలము.

పంటలు కోతల కాలం. భోగి, సంక్రాంతి, కనుమబీ శిశిర ఋతువు: మాఘం, ఫాల్గుణం, బాగా చల్లని ఉష్ణోగ్రతలు, 10

డిగ్రీల కంటె తక్కువ, ఆకురాల్చు కాలం, ఉగాది, వసంత పంచమి, రథసప్తమి/మకర

సంక్రాంతి, శివరాత్రి, హెూళీ...

భారతీయ పురాణాలలో, శరదృతువు సరస్వతి దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించ బడుతుంది, దీనిని "శరదృతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. అలంకార శాస్త్రం నిర్దేశించిన అష్టాదశ వర్ణనల్లో ఋతు వర్ణన ప్రధానమైనది కాబట్టి మన తెలుగు కావ్యాలలో కూడా సాంప్రదాయికంగా ఈ ఆరు ఋతువుల వర్ణనే కనిపిస్తుంది. రామ కిష్టయ్య సంగన భట్ల...

# యువతలో ఫ్యాటీ లివర్ డేంజర్

భారతదేశంలో ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) కేసులు రానురాను ముంచుకొస్తున్నాయి. ఈ కేసుల ప్రాబల్యం 9 శాతం నుంచి 38 శాతం వరకు అమాంతంగా పెరిగిందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 2023 లో ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనంలో దాదాపు 35 శాతం కేసులు పిల్లల్లోనే సంభవిస్తున్నాయని గుర్తించారు. గతంలో ప్రతి 1015 మందిలో ఒకరికి ఈ సమస్య గుర్తిస్తే ప్రస్తుతం ప్రతి ఇద్దరిలో ఒకరికి ఫ్యాటీలివర్ కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో 30 కోట్ల నుంచి 40 కోట్ల వరకు ఫ్యాటీ లివర్ బాధితులున్నారు. ముఖ్యంగా యువతలో ఫ్యాటీలివర్ ముప్పు పెరుగుతోంది.ఐటి ఉద్యోగుల్లో పని ఒత్తిడి, కదలికలేని నిశ్చల జీవనశైలి, కారణంగా 80% మందిలో ఫ్యాటీ లివర్ పొంచి ఉంటోందని వైద్య నిపుణుల అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ప్రతి అవయవాన్ని సక్రమంగా పనిచేయించే బాధ్యత తీసుకునేది కాలేయమే. కాలేయం జీర్ణవ్యవస్థకు అనుబంధంగా ఉన్న అతిపెద్ద గ్రంథి. ఇది 500కు పైగా ప్రాణాధార పనులు చేస్తుందని, కొవ్వు దశలవారీ పెరిగిపోతే కాలేయం తన విధులను నిర్వర్తించడం మానేస్తుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఆహారం మొదలు మందుల వరకు కాలేయం మీదుగానే ప్రయాణం సాగిస్తాయని అంటున్నారు. కాలేయ కణజాలంలో 5% కంటే ఎక్కువ కొవ్వు ఉన్నప్పుడు ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. ఫ్యాటీలివర్ తనకుతాను ప్రమాదకారి కాకపోయినా, దీని లక్షణాలు సకాలంలో గుర్తించకపోతే సింపిల్ ఫ్యాటీ లివర్, ఇన్‌ఫ్లమేషన్ (స్టీటోహెపటిటిస్),ఫైబ్రోసిస్, సిర్రోసిస్ అనే నాలుగు దశల్లో ఫ్యాటీ లివర్ పెరిగిపోతుంది. సిర్రోసిస్ పెరిగితే కాలేయం దెబ్బతినడం శాశ్వతమవుతుంది. కాలేయం పూర్తిగా చెడిపోతేనే కానీ ఫ్యాటీలివర్ (కొవ్వు కాలేయం) లక్షణాలు బయటపడవు. ఫ్యాటీ లివర్ ప్రారంభంలో కనిపించే లక్షణాలపై ఎవరికీ అవగాహన సరిగ్గా ఉండడం లేదు. అందుకని ఫ్యాటీ లివర్ కేసులు చాపకింద నీరులా విస్తరిస్తున్నాయి. ఈ లక్షణాలపై అవగాహన కల్పించడానికి కొన్ని వైద్య సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించాయి. ఫ్యాటీ లివర్‌ను చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్‌తో సహా మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ఫ్యాటీలివర్ వ్యాధులు ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎఎఫ్ఎల్‌డి), నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డీ) అనే రెండు రకాలు. మద్యపానం వల్ల ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డి) చాలా మంది యువకుల్లో సర్వసాధారణంగా కనిపిస్తుంది. ముఖ్యంగా జీవక్రియ రుగ్మతలు (మెటబాలిక్ డిజార్డర్లు) అంటే ప్రొటీన్లు, కొవ్వులు, కార్బొహైడ్రేట్లు వంటి స్థూలపోషకాలను శరీరంలో నిర్వహించడం, పంపిణీని చేయడం వంటి ప్రక్రియలు సరిగ్గా జరగకపోవడం వల్ల వచ్చే రుగ్మతలు. శరీరంలో సాధారణ జీవక్రియను అసాధారణ రసాయన ప్రతిచర్యలు మార్చినప్పుడు జీవక్రియ రుగ్మతలు సంభవిస్తాయి. అలాంటి రుగ్మతలు ఉన్నవారిలో ఎన్ఎఎఫ్ఎల్‌డి కనిపిస్తుంది. ఆల్కహాలు అలవాటు లేని వారిలో అధిక బరువు, మధుమేహం, కొలెస్ట్రాల్, థైరాయిడ్ సమ్యలతో నాన్‌ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ ముప్పు పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే కాలేయం వాపు వచ్చి, సరిగ్గా పనిచేయలేని పరిస్థితి ఏర్పడితే హెపటిటిస్ వ్యాధి ఏర్పడుతుంది. వైరల్ వ్యాపించడం వల్ల ఇది దాపురిస్తుందని వైద్యులు చెబుతున్నారు. 2030 నాటికి హెపటిటిస్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిస్తోంది. ఏటా జులై 28 ని ప్రపంచ హెపటిటిస్ దినంగా పరిగణిస్తున్నారు. రొటీన్‌గా హెల్త్ స్క్రీనింగ్ చేసేటప్పుడు ఈ కేసులు బయటపడుతున్నాయని డాక్టర్లు పేర్కొంటున్నారు. 2021లో 50 అధ్యయనాల నుంచి వెలువడిన 62 డేటాలను విశ్లేషించగా, దేశంలోని పెద్దల్లో 38 శాతం మందికి ఎన్ఎఎఫ్ఎల్‌డీ ఉన్నట్టు బయటపడింది. ఈ కేసుల్లో 53.5 శాతం చండీగఢ్ కేసులే కనిపించాయి. అలాగే పిల్లల్లో 35 శాతం వ్యాపించినట్టు బయటపడింది. ఎందుకు ఈ విధంగా కేసులు అకస్మాత్తుగా పెరిగిపోతున్నాయని పరిశీలిస్తే నగరీకరణ విస్తరించి ఆధునిక జీవనశైలి లోను, ఆహారపు అలవాట్లలోను వస్తున్న మార్పులే ఎక్కువగా ఈ కేసులు పెరగడానికి కారణమవుతున్నాయని తెలుస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ కేసుల ప్రాబల్యం 16 నుంచి 32 శాతం వరకు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 10 శాతం వరకు ఉంటోంది. కొవిడ్ వ్యాప్తి నేపథ్యంలో చాలా ఐటి కంపెనీలు వర్క్ ఫ్రం హెూమ్ విధానాన్ని అనుసరించాయి. కొన్ని కంపెనీలు ఈ పద్ధతిని ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి.శరీర కదలికలు లేని నిశ్చల జీవన విధానం, శారీరక వ్యాయామం లేకపోవడం ఒక కారణం కాగా, అధిక కార్బోహైడ్రేట్, మసాలా దినుసులు, కొవ్వు, ఉప్పు అధిక శాతం ఉండే జంక్‌ఫుడ్ ఆరగించడం మరో ప్రధాన కారణమవుతోంది. ఫలితంగా ఎన్ఎఎఫ్ఎల్‌డి ఫ్యాటీలివర్ కేసులకు ఊతం పెరుగుతోంది. అందువల్ల ప్రాసెస్ చేసిన ఆహారాన్ని, చక్కెర పదార్థాలను పరిమితం చేయాలి. ఎన్ఎఫ్ఎల్‌డికి మెటబాలిక్ సిండ్రోమ్‌తో బలమైన సంబంధం ఉంటుంది. మెటబాలిక్ సిండ్రోమ్ అంటే పలు జీవప్రకియల్లో ఏర్పడే విపరీత పరిణామాల వల్ల కలిగే ఇబ్బందుల సమాహారం. ఈ ఇబ్బందులు దీర్ఘకాలిక జబ్బులైన గుండెపోటు, అధిక రక్తపోటు, టైప్ 2 డయాబెటిస్‌కు దారితీస్తాయి. అయితే ఫ్యాటీలివర్ కేసులు పెరగడానికి ప్రధానంగా పిఎన్‌పిఎల్ఎ 3 అనే జన్యువు కీలకపాత్ర పోషిస్తున్నట్టు నిపుణులు హెచ్చరిస్తున్నారు. పిఎన్‌పిఎల్ఎ 3 జన్యువు మన శరీరంలో అడిపోన్యూట్రిన్ అనే ప్రొటీన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది కొవ్వులో, ,, కాలేయ కణాల్లో ఉండి కొవ్వు ఉత్పత్తి, విచ్ఛిన్నతను నియంత్రించడానికి సహకరిస్తుంది. ఆహారంలోని కొవ్వులను ప్రాసెస్ చేయడానికి, నిల్వ చేయడంలో సాయపడడానికి, నియంత్రించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ జన్యువుకు హెపాటోసెల్లర్ కార్సినోమా, స్టీటోసిస్, ఫైబ్రోసిస్ వంటి కాలేయ వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. ఈ జన్యువు పనితీరు కోల్పోతే హైపటోసైట్ (కాలేయ కణాల)లో ట్రైగ్లిజరైడ్ చేరడమే కాక, ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది. సాధారణంగా స్త్రీలలో కాలేయం 7 సెంమీ, పురుషుల్లో 10.5 సెంమీ వరకు పరిమాణం ఉంటుంది. ఫ్యాటీ లివర్ అయితే సాధారణ పరిమాణం కంటే 2 నుంచి 3 సెం.మీ ఎక్కువ ఉంటుంది. ఫ్యాటీ లివర్ రక్తపరీక్షలతో పాటు అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో బయటపడుతుంది. ఉదర భాగంలో కుడివైపు నొప్పి కలిగితే లివర్ సమస్య ఉన్నట్టు భావించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఫ్యాటీ లివర్ చికిత్సకు హెపటోప్రొటెక్టివ్ ఏజెంట్లు, మెటబాలిక్ సిండ్రోమ్‌టార్గెట్ చేసే డ్రగ్స్, న్యూట్రాస్యూటికల్స్ వినియోగిస్తారు. ఫ్యాటీ లివర్ చికిత్సను హెపాటిక్ స్టీటోసిస్ చికిత్స అని కూడా పిలుస్తారు. పెరిగిన రక్తలిపిడ్ స్థాయిలను పూర్వస్థితికి తీసుకురావడం, ఇన్సులిన్ సెన్సిటివిటీ సాధారణీకరణ, వంటి వాటిపై ఈ ఫ్యాటీ లివర్ చికిత్స ఆధారపడి ఉంటుంది. 2019లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఊబకాయం ఉన్న రెండేళ్ల వయసు పిల్లల్లో కూడా ఫ్యాటీలివర్ ప్రాబల్యం కనిపిస్తోంది. ఇలాంటి పిల్లల్లో పొత్తికడుపు అసౌకర్యంగా ఉండడం, అలసట, కండరాల నొప్పి, ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ (ఉదరంలోని ఆమ్లంపైకి ప్రవహించడం)ఎక్కువగా నిద్రపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇక స్త్రీలల్లో ఫ్యాటీ లివర్ కేసులు చాలా తక్కువ. అయితే గర్భధారణ సయయంలో హార్మోన్ల మార్పులు, మెనోపాజ్ (రుతుక్రమం ముగింపు) వల్ల ఫ్యాటీ లివర్ వచ్చే ముప్పు కలుగుతుంది. ఈ వ్యాధి పెరుగుతున్నప్పుడు అలసట, ఉదర అసౌకర్యం, కాళ్లు లేదా పొత్తి కడుపులో ద్రవం ఏర్పడటం (ఎడీమా) వంటి లక్షణాలు కనిపిస్తాయి. గర్భం దాల్చిన 20 వారాల తరువాత కాలేయం పని చేయకపోవడం క్లినికల్ పరీక్షల్లో బయటపడుతుంది. వికారంగా ఉండడం, వాంతులు, ఆకలి లేకపోవడం, పొత్తికడుపులో నొప్పి, తలనొప్పి, గందరగోళం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొంత మంది రోగులకు అధిక రక్తపోటు, మూత్రంలో ప్రొటీన్ కూడా ఉండవచ్చు. రక్తస్రావం, రక్తంలో తక్కువ చక్కెర స్థాయిలు ఇవన్నీ కాలేయ వైఫల్యానికి సూచనలని చెప్పవచ్చు. అందుకనే ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవడమే కాక, రోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేస్తే కాలేయం పదిలంగా ఉండడానికి వీలవుతుంది. తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన కిటోజెనిక్ డైట్ వల్ల ఇలాంటి ముప్పు చాలా వరకు తగ్గుతుందని అమెరికాలోని కెంటకీ యూనివర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. కిటోజెనిక్ డైట్ అంటే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారం. వేపుళ్లు, చిరుతిళ్లు, నూనె పదార్థాలు కావు. గింజలు, మాంసాహారం, చేపలు వంటివి కిటోజెనిక్ డైట్ కిందకు వస్తాయి. కార్బోహైడ్రేట్లు 50 గ్రాములు మోతాదుకన్నా తక్కువగా ఉండేలా ఆహారం తీసుకోవాలి. కిటోజెనిక్ ఆహారం వల్ల మెదడు లోని నాళాలు చైతన్యవంతం కావడమే కాక, నరాల క్షీణత కూడా తగ్గుతుందని చెబుతున్నారు. అలాగే ఇలాంటి డైట్ వల్ల తెలివితేటలు, జ్ఞాపకశక్తి పెరుగుతాయని పరిశోధకులు చెబుతున్నారు. అందువల్ల ఫ్యాటీ లివర్‌ను నివారించడానికి సరైన పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం.

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి



డెన్మార్క్ దేశానికి చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత హాన్స్ క్రిస్టియన్ ఆండర్సన్ 2 ఏప్రిల్ 1805 న జన్మించాడు. ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 2 ను అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవంగా ఇంటర్నేషనల్ బోర్డ్ ఆన్ బుక్స్ ఫర్ యంగ్ పీపుల్ (%×దీదీ%) అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తోంది.1967 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్నారు. పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ముఖ్య ఉద్దేశం. చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి ?వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా, పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి ఆయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగుతున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటి ల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండేవారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి...వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, పుస్తక దినోత్సవం సందర్భంగా పిల్లలలో పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

# పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్01 (వుదయం ప్రతినిధి): మున్సిపల్ పట్టణంలోని 3వ వార్డులో ఈరోజు రేషన్ డీలర్ సత్యం సెట్ గారి రేషన్ షాప్ లో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్క పేదవానికి ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన గౌరవ నారాయణఖేష్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసి పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోకసరి రుజువైందనీ ఎమ్మెల్యే అన్నారు . దేశంలో ఏ రాష్ట్రం కానీ ఏ పార్టీ గాని చేయని ఒక గొప్ప నిర్ణయం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని ఎమ్మెల్యే గారు అన్నారు పేద ప్రజల కష్టాలు తెలిసిన పార్టీగా పేదలకు ఏది అవసరం ఉందో తెలిసిన పార్టీగా పేదలకు న్యాయం చేసే పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒకటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేదని ఎమ్మెల్యే గారు అన్నారు .గతంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీలో కేవలం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గాని నాయకుల యొక్క ఇండ్ల ముందలనే సిసి రోడ్లు కానీ సిసి మురికి కాలువలు వేసుకున్నారు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీలతో తేడా లేకుండా ఎక్కడైతే సమస్య ఉందో ఎక్కడైతే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో మొదట అక్కడనే సిసి రోడ్లు గాని సిసి మురికి కాలువలు గాని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలు మరియు మహిళా సోదరీమణులు ఎంతో సంతోషంతో ఏ ప్రభుత్వం చేయని పనిని మీరు చేసి దాని కుడి సన్న బియ్యం తినే ఈ రోజుల్లో ఒక బిదవాడికి సన్న బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీకి మరియు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్, హనుమాండ్లు, నర్సింలు, కౌన్సిలర్లు, రాజు పాటిల్ డిప్యూటీ తాసిల్దార్,తాహెర్ ఆలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,రమేష్ చౌహాన్ కాంగ్రెస్ నాయకులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సత్యం సెట్,నర్సింలు సెట్, మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం సంగెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. చారిత్రక పుట్టలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు. 10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి కి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి!



హనుమకొండ, ఏప్రిల్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట్ హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# కోదాడలో పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ సంబరాలు.

ఎదలకు పట్టెదన్నం తో కడుపు నింపేందుకు సన్న బియ్యం.........మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు



కోదాడ టౌన్ ఏప్రిల్ 1(వుదయం) దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఔల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు , టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మి నారాయణ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆజాద్ నగర్ నయనగర్ 13వ వార్డులో ఆర్డీవో ఆర్ సూర్యనారాయణ తో కలిసి రేషన్ డీలర్లు రామ్మూర్తి, యోగానందం, అశోక్, రాజేందర్, శ్రీనివాస్ రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదలకు పట్టేడు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలి తీర్చాలని ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది అన్నారు. సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టేందుకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ప్రారంభించేందుకు హుజూర్నగర్ రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సన్న బియ్యం పథకాన్ని ఎటువంటి అవకతకులు లేకుండా లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డిటి రామిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, టి పి సి సి ప్రచార కమిటీ కన్వీనర్ కె ఎల్ ఎన్ ప్రసాద్, వార్డు మహిళా నాయకురాలు నాగమల్లేశ్వరి, మాజీ వార్డు సభ్యులు డాక్టర్ బ్రహ్మం, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆనందమే కాంగ్రెస్ లక్ష్యం గా నర్సక్క పల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ...

## నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.



పరకాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి): నిరుపేదల ఆనందమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సక్క పల్లి గ్రామ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, పరకాల ఎమ్మెల్యే రేవంత్ రెడ్డికి నడికూడ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పాడి కల్పన ప్రతాపరెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుర్రాల సాంబరెడ్డి మలకపేట టెంపుల్ డైరెక్టర్ నిట్టె బాలరాజు సీనియర్ నాయకులు నాగుల శ్రీనివాసరావు కొడపాక ఐలయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి తలగంపరాజు ఆవుల సుమన్ పాడి వివేక్ రెడ్డి జుక్కజువ్వ రాజు యాదవ్ పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు.



ఖానాపురం ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికీ సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా మంగళవారం మండల కేంద్రంలోని శాఖమూరి చిరంజీవి రేషన్ షాప్ పరిధిలోని సన్నబియ్యాన్ని తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖామూరి హరిబాబు మండల ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు నిరుపేదలకు ప్రకటించిన విధంగా అన్ని రకాల సంక్షేమ పథకాలను విడుతలవారీగ ప్రజలకు లబ్ధిదారులకు అందజేస్తామని తెలుపుతూ మండల కేంద్రంతోపాటు బుధరావుపేట మంగళవారిపేట, కొత్తూరు గ్రామాల్లోని ఆయ రేషన్ షాపుల వద్ద సన్న బియ్యాన్ని తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మండల డిప్యూటీ తాసిల్దార్ రాజరేణుక, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి పొదుపుగంటి మధుసూదన్ రావు, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్నతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మండవ ప్రసాదరావు, దేవినేని జ్యోతివేణుగోపాల్ రావు, మూడు పూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ లాల్ సాహెబ్, బొమ్మగాని నవీన్ గౌడ్, జాటోత్ నరసింహనాయక్, గూగులోతు రాజు, నునావతు మోహన్, నాయకులు రంగు కుమార్, ఎడ్ల మోహన్ రెడ్డి, బ్రహ్మచారి, సాయిలు, పోషాలు, కోరే రాములు, వల్లే రవి, సంపత్, రాజ్ కుమార్, రవీందర్,బానోత్ వీరన్న, నరసయ్య, పల్స రమేష్, చెడిపాక వినోద్ కుమార్, గట్ల సుదర్శన్, నారగాని సమ్మయ్య,షేక్ చాంద్ పాషా, మహాలక్ష్మి వెంకన్న, ఓర్సు యాకాంతం, సోమ దామోదర్, చెడిపాక రామస్వామి, మహిళ గ్రామ పార్టీ అధ్యక్షురాలు పోల్కం ప్రమీల, ఉపేందర్, లింగిడి వెంకన్న, కోడి శ్రీను,ఖాదర్ పాషా, గుండు సాంబయ్య, చెడిపాక యాకయ్యా,ఎడెల్లి రమేష్, బొర్రా మల్లేష్,గుండగని జానయ్య, కొమ్ము ఐలయ్య, ఖమ్మ%శీ%పాటి యాకన్న, కోడి శ్రీశైలం, కత్తెరపల్లి రాజు, కట్లోజు వెంకటేశ్వర్లు, పెద్దపెల్లి సంపత్, బ్రహ్మచారి, ఖమ్మం జానీ,మహమ్మద్ నజీర్, నాగరాజు, సర్దార్, యాసీదు పాషా,మహేష్,వినయ్, నాగరాజు రేషన్ డీలర్లు ఎడ్ల సునీత, అదిరాల కిషన్ రావు, ఎలంషెట్టి ప్రసాద్ , కడారి రమేష్, రికార్డ్ అసిస్టెంట్ పైరబోయిన ఐలేష్ సిబ్బంది గ్రామస్తులు తెల్లరేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తాం

గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) గతంలో ఎప్పుడో జరిగినా వివాదాలు పరిష్కరించబడి ప్రశాంతంగా ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన వీడియోస్ ను మరల సోషియల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడూ కథనాలను ప్రచురించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గద్వాల్ సిఐ టి శ్రీను హెచ్చరించారు. గతంలో అనగా సుమారు 3 సంవత్సరాల క్రితం కెటి దొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామం లో డా. బి. అర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో గ్రామంలో వివాదాలు జరుగగా ఆ సమయంలో గ్రామ పెద్దలు, రెవెన్యూ, పోలీస్ అధికారులు మాట్లాడి డా.బి.అర్. అంబేద్కర్ విగ్రహంను ఘనంగా ఏర్పాటు చెయ్యడం జరిగింది. సుమారు 3 సంవత్సరాలుగా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రస్తుత పోటో కూడా చూడవచ్చు. కానీ పాత వీడియోస్ ను కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో మరలా పోస్టు చేస్తూ ఫేక్ న్యూస్ వ్రాస్తూ షేర్ చెయ్యడం జరుగుతుంది. అట్టి వారిపై జిల్లా సోషల్ మీడియా సెల్ నిఘా ఉంచింది. వారిని గుర్తించి చట్ట ప్రకారం కేసులు నమోదు చెయ్యడం జరుగుతుంది కావున సోషల్ మీడియాలోఎవ్వరు కూడా ఫేక్ న్యూస్ ను సర్క్యులేట్ చేయవద్దు. ఉల్లగించిన వారి పై కేసులు నమోదు చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

# రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) ఐజ పట్టణ కేంద్రంలో బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే సన్న బియ్యం ?10,000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవని తెలిపారు. రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణాకి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుంది. పేదలకు ఇచ్చే సన్న బియ్యానికి అయ్యే ఖర్చులో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ?10 మాత్రమే చెల్లిస్తుంది, మిగితా ?40 కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని దాచి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారు. అందుకే రేషన్ కార్డులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోటో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అభ్యర్థి శివా రెడ్డి, మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, రాజశేఖర్, వెంకటేష్, బెల్లం నర్సింలు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ చేయూత

మంచిర్యాల, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రాజుగూడ గ్రామపంచాయతీ జైతుగూడకు చెందిన బోయిడి లక్ష్మి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి కుమారుడు,
కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త బోయిడి కన్నయ్యకు 5000/- ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానం ప్రకారంగా తెల్ల రేషన్ కార్డుదారులకు 01 ఏప్రిల్ 2025 నుండి సన్నబియ్యం అందజేయటం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని గ్రామపంచాయతీ రేషన్ షాపు లో మొదలై రాజీవ్ గృహకల్ప వద్ద రెండు చోట్ల, ఎస్సీ కాలనీ అంబేద్కర్ స్టాచ్యూ వద్ద అనంతరం ఫేస్ 1 రేషన్ షాప్ వద్దకు వచ్చి సన్న బియ్యం పంపిణీ చేసారు. అందరికీ సన్న బియ్యం అందేలా చూడలని డీలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో, పాల్గొన్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పలు కార్యక్రమాల్లో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు కార్యక్రమాల్లో భాగంగాదమ్మపేట గ్రామపంచాయతీ నెమలిపేటకాలనీలో ఎస్ డి ఎఫ్ నిధులు 10 లక్షలతో నిర్మించే హైలెవల్ చట్టా పనులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు ప్రతిష్టాత్మకంగా ఉచితంగా అందిచే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దమ్మపేట జీసీసీ గోడాన్ సముదాయంలో లబ్ధిదారులకు పంపిణీ చేసి సన్నబియ్యం పథకాన్ని వారి చేతులతో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలకు నేడు నుంచి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జరుగుతుందని ఈ కార్యక్రమం ఉగాది పండుగ రోజున ప్రారంభం జరిగిందని ఆయన అన్నారు తదనంతరంమల్లారం కాలనీలో జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ను సందర్శించి కక్షిదారుల దాహార్తిని తీర్చడం కోసం సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ ద్వారా





వారి కుమారుడి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ ద్వారా కోర్టుకు సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు కోర్టు ముందు రహదారిపై భారికేడ్ల ఏర్పాటు న్యాయవాదుల సౌకర్యార్థం విశ్రాంతి గది ఏర్పాటుకు సుముకత వ్యక్తంచేసి కేసుల వివరాలను పరిశీలించారు

నల్లకుంట గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఊకే చంద్రం సతీమణి అనారోగ్యంతో ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందేలా చూస్తానని భరోసానిచ్చారు అదేగ్రామంలో పాస్టర్ దైవప్రసాద్ జానకీ కుమార్తె ఓణీల వేడుక ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు గోపాలపురం గ్రామంలో ఈ నెల 11 వ తారీఖు నుంచి రామాలయం బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాల పనులు పరిశీలించారు అనంతరం గండుగులపల్లి చౌకధరల దుకాణంలో ఉచిత సన్నబియ్యం పంపిణీలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ వాణి , ఆర్ఐ భిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ , కాంగ్రెస్ నాయకులు , పగడాల రాంబాబు చినశెట్టి చిట్టిబాబు, చామర్తిగోపిశాస్త్రి, చినశెట్టి యుగంధర్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హెచ్ సి యు భూములపై ప్రభుత్వ వైఖరి మారాలి

### బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మణిశంకర్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)హైదరాబాద్ నగరానికి ఊపిరితిత్తుల వంటి హెచ్ సి యు లోని 400 ఎకరాల భూమి అత్యంత క్రూరంగా లాక్కుంటు ప్రకృతి బీభత్సాన్ని సృష్టిస్తూన్న రేవంత్ సర్కారు వైఖరి మారాలని బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జాజాపుర్ మణిశంకర్ డిమాండ్ చేశారు. యూనివర్సిటీ విద్యార్థులపై ఏకపక్ష ధోరణితో పోలీసు జూలుం ప్రదర్శనను ఖండించారు. జీవవైవిధ్యమైన వృక్షజాతులు, పక్షిజాతులు, జింకలు, నెమళ్ళు, సహజ సిద్ధంగా ఏర్పడిన కుంటలు చెరువులు కలిగిన యూనివర్సిటీ భూములను దౌర్జన్యంగా అన్యాక్రాంతం చేస్తున్నారని, ఈ ప్రకృతిపై రేవంత్ సర్కార్ దౌర్జన్యానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తున్న పోలీసులు అరెస్టు చేసిన యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే బేషరత్తుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదలకు సున్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్



వెల్దండ ఏప్రిల్ 1 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న గొప్ప నిర్ణయం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిశా కమిటీ సభ్యులు మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని రాగాయపల్లి గ్రామంలో రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, రామస్వామి, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## అండర్ డ్రైనేజ్ కోసం భూమి పూజ



మరికల్ ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో మంగళవారం పేట ఎమ్మెల్యే చిట్టెం డాక్టర్క పర్ణ రెడ్డి ఎస్సీ కాలనీలో అండర్ డ్రైనేజీ కోసం భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చేలా అభివృద్ధి పనులు చేస్తామని పార్టీలకతీతంగా మరికల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పేట జిల్లా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి బీసీ సెల్ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య మండల కాంగ్రెస్ నాయకులు హరీష్ మండల యూత్ ప్రెసిడెంట్ ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ జింగిడి శ్రీనివాసులు రాజమణి ఎల్ రాములు రామకృష్ణ పెంట మీద రాఘవేందర్ పాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు

## 6గ్యారంటీలు అమలుచేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఏప్రిల్ 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి):100 రోజులలో 6 గ్యారంటీలలోని 13 అంశాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినా గ్యారంటీలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్న వైనం మనమంతా చూస్తూనే ఉన్నాం. ఆనాడు ఆరు క్యారెంటీలు 100 రోజులలో అమలు చేస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన గ్యారెంటీ కార్డులను ప్రజలకు ఎరగా వేసి ఓట్లను దండుకున్నారు. హామీలు అమలు కాకపోగా రైతులు, సామాన్య ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్నారు. ఆరు గ్యారెంటీలను 100 రోజులలో అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసినందుకుగాను, తెలంగాణ ప్రజలను ఫూల్స్ చేసినందుకుగాను, ప్రజల పక్షాన బి ఆర్ యస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, నియోజకవర్గ ఇంచార్జి,మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు



దమ్మపేట పోలీస్ స్టేషన్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అలాగే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పైన కేసులు నమోదు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మండల నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బూడే, అబ్దుల్ జిన్న, నియోజకవర్గ విభజన విభాగ కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, మాజీ సర్పంచ్ ఊయ్యాల చిన వెంకటేశ్వరావు, నాయకులు శ్రీరాముల చక్రదరావు,కాసిని శ్రీను, కోర్స వెంకటేశ్వరావు, పాకనాటి శ్రీను, బండి ప్రసాద్,మద్దెల పుల్లారావు,సున్నం నరేందర్,తోలెం మల్లేశ్వరావు,వాడపల్లి ఆనంద్,మడిపల్లి పోలరావు, సుబ్బారావు,శేషాద్రి, శ్రీను,భూక్యా రాజు, రూపా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ మండల ఉయ్యాలవాడ గ్రామ కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరి హనుమ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రానికి ప్రతి ప్రజలకు అందే విధంగా సన్న బియ్యం 6 కిలోల చొప్పున ప్రతి ఒక్కరికి రేషన్ షాప్ ద్వారా పంపిణీ జరుగుతుందని తెలిపారు డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ మండల కేంద్రంలో అన్ని గ్రామాలు రేషన్ సన్న బియ్యం పంపిణీ ప్రతి ఒక్కరికి చేరాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆలూరు రామయ్య, సొసైటీ డైరెక్టర్ పెద్దిని నరసింహరావు, తెలంగాణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రమీల, రామారావు, రేషన్ డీలర్లు మెదరమెట్ల సత్యం ,నున రాంబాబు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### పాలకుర్తిశాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి

వరంగల్/రాయపర్తి ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని మంగళవారం మండల కేంద్రంలో పరకాల నాగరాజు రేషన్ షాప్ నెంబర్ తొమ్మిదిలో ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.చారిత్రక పుట్టలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు.10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.పేదలకు సన్న బియ్యంపథకాన్నిప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి సి ఎస్ ఓ శివప్రసాద్ రెడ్డి, మధుసూదన్ మండల



తాహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో జి కిషన్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణారెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సీ సెల్ టిపిసిసి కో కన్వీనర్ కందికట్ల రాజయ్య, మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నర్సయ్య, భూక్యా సమ్మయ్య, పెండ్లి మహేందర్ రెడ్డి, ఇల్లందుల భగవాన్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత్, రేషన్ డీలర్ అధ్యక్షులు ఉపేందర్, భాస్కర్, సోమన్న, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

: కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి


సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కె హెచ్ అర్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1,(వుదయం ప్రతినిధి ),తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సాయి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ (లడ్డు), సీనియర్ మల్లికార్జున్, మెడ శ్రీను, శ్రీనివాస్, రహీమ్, సంజీవ, మిట్టు పాల్గొన్నారు.

## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి.

### ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 1.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా చిలుపూరి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నర్సంపేట నియోజకవర్గ పరిధిలో బలోపేతం చేసి మొదటి నుండి ఎన్ని అవకాశాలు వచ్చినా వదులుకొని కాంగ్రెస్ పార్టీ వీడకుండా కార్యకర్తలని కంటికి రెప్పలా కాపాడుకుంట నర్సంపేటని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మాధవ రెడ్డికి క్యాబినెట్లో మంత్రి స్థానం కల్పించాలని అధిష్టానన్నీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## సన్న బియ్యం పంపిణీ మొదలుపెట్టిన కాంగ్రెస్ నాయకులు



కొండపాక ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): ధనిక పేద అనే తేడా లేకుండా అందరూ నాణ్యమైన ఆహారం తీసుకోవాలనే ఉద్దేశంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ చేయాలని కృత నిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ఉగాది పండుగ రోజు ప్రారంభించిన విషయం తెలిసందే. దీనిలో భాగంగా మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రంతో పాటు దమ్మక్కపల్లి లో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం లబ్ధిదారులకు అందించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపఠానికి పాలాభిషేకం చేశారు కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల తహసిల్దార్ దిలీప్ నాయక్, ఆర్ ఐ బాలకిషన్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ , కొండపాక మండల మాజీ ఎంపీపీ మంచాల అనసూయ– కనకరాములు,మండల అధ్యక్షులు లింగారావు, మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు వీరబ్రహ్మం, శ్రావణ్ ఆకారం సరోజ– శ్రీనివాస్, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను చందు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొంచెం రవి, దమ్మక్కపల్లి తాజా మాజీ సర్పంచ్ నీల మల్లేశం,కొండపాక కాంగ్రెస్ పార్టీగ్రామ అధ్యక్షులు బుద్ధి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు, బ్రాహ్మం తో పాటు ప్రజలు పాల్గొన్నారు

## రేషన్ బియ్యం ప్రారంభించిన తాసిల్దార్ కృష్ణవేణి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమన్ని ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో రేషన్ షాప్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాలా సుమేర్ జైన్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటిలింగం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, రేషన్ డీలర్ మల్లం అనిల్, రామకృష్ణ, రెడ్డబోయిన శంకర్, మహేష్, ఫరీద్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దాసరి నాని, తదితరులు పాల్గొన్నారు

## కూరగాయల మార్కెట్ బంద్‌కు పిలుపు

కాగజ్‌నగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): కాగజ్‌నగర్ పట్టణంలో బుధవారం కూరగాయల మార్కెట్ బంద్ చేపట్టనున్నట్లు రైతులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తైబజార్ వేలందారులు ప్రతి కూరగాయల బుట్టకు పది రూపాయల చొప్పున 10 బుట్టలు ఉంటే రూ. 100 వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అందుకు నిరసనగానే కూరగాయల మార్కెట్ బంద్ చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. రైతులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మద్దతు పలికారు.

# విశ్వవిద్యాలయ భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి..

## : జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ డిమాండ్.




హైదరాబాద్, ఏప్రిల్ 1,(వుదయం ప్రతినిధి )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయానికి సంబంధించిన 400 ఎకరాల భూమి అమ్మకాన్ని వెంటనే ఆపాలని జె ఎన్ టీ యు హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ప్రజ ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను విద్యార్థుల అవసరాలకు, భవిష్యత్ కి కృషి చేయాలి కానీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చేస్తున్నా ప్రయతనాన్ని విరామించుకోవాలని ప్రభుత్వంనికి డిమాండ్ చేశారు.

వేలం ఆపాలని పోరాటం చేస్తున్నా విద్యార్థి సంఘాల విద్యార్థులను అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నమని, వృక్ష సంపాదను కాపాడాలని, హెచ్ సి యు లో అర్ధరాత్రి కూడా బుల్డజర్లతో చెట్లను కూల్చడం వల్ల అక్కడి నెమల్ల అర్థనాదలు హృదయపూర్వకంగా ఉన్నాయన్నారు. పర్యావరణ విధ్వంసంన్ని వెంటనే అపి అటవీ సంపాదను, జీవవైవిద్యాన్ని కాపాడాలని అన్నారు. హెచ్ సి యు భూముల వేలం ఆపకపోతే దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలను కలుపుకొని పెద్ద ఎత్తున్న ఉ ద్యమం చేస్తామని జె ఎన్ టీ యు హెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ నుండి హెచ్చరించారు.

# 29 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

## నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్పూర్ గ్రామానికి చెందిన తెలుగు హనుమంతు అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యం సేకరించి మంగళవారం ఆటోలో 29 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను కర్ణాటకకు తరలిస్తుంటే జలాల్పూర్ బస్టాండ్ దగ్గర టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి డిటి కాలప్ప పంచనామానంతరం తెలుగు హనుమంతు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ ను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# అక్రమ అరెస్టుల తో పోరాటాలను ఆపలేరు: సిపిఎం



మధిర ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం వేయడం ప్రభుత్వం విరమించుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడాలని ఇట్లాంటి భూములను ప్రభుత్వం ఆధీనంలో ఉంచుకొని ప్రభుత్వ అవసరాల కోసం ఉపయోగించాలి తప్ప, ప్రభుత్వం వాటి నీ అలవా సలవాలగా అమ్ముకోవటం మానేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఇట్లాంటి వేలం పాటలను ఆపడం కోసం పోరాటాలను నిర్వహించే నాయకులను , నిర్బంధాల ద్వారా ఆపలేరని,ఎప్పటికైనా యూనివర్సిటీ భూములను అమ్మటం మానుకోవాలన్నారు. అరెస్టు చేసి మదిర టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామ నరసయ్య, వడ్రాణపు మధు నాయకులను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయండి...



చంద్రుగొండ, ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి ): స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోసపూరితమైన హామీలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా, ప్రజలను ఒక్కదారు పట్టిస్తూ రాజకీయాలు చేస్తున్నారని, ఇచ్చిన హామీలను గ్యారంటీ కార్డులో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చారని, వాటిని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అసెంబ్లీ సాక్షిగా తులం బంగారం ఇవ్వలేమని, కొత్త పెన్షన్లు ఇవ్వలేమని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేమని, రైతులకు రుణమాఫీ చేయలేమని తేల్చి చెప్పినారు. పేద ప్రజలను, రైతులను, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దారా వెంకటేశ్వర్లు, నల్లమోతు వెంకటనారాయణ, భూపతి రమేష్, మేడా మోహన్ రావు,సూర వెంకటేశ్వర్లు,బడిగల శ్రావణ్ కుమార్, పాండ్ల అంజన్ రావు, చల్ల జానకి రాములు, బానోత్ బాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్ ఎస్ యు ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేత



అలంపూర్ ఏప్రిల్ 1 (వు దయం ప్రతినిధి) అయిజ లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో అక్రమ కేసులో భాగంగా 491/2021 లో ఎన్ ఎస్ యూ ఐ నాయకులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తూ వొచ్చారు. చాలా సార్లు నాన్ బెయిలబుల్ వ్యారంటీ చేసిన ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అడ్వొకేట్ సురేష్ గౌడ్ సహాయ సహకారాలతో మంగళవారం గద్వాల్ కోర్ట్ లో 491/21 అక్రమ కేసును జిల్లా జడ్జి కేసును కొట్టి వెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, అడ్వకెట్ సురేష్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. కోర్టు కి హాజరు అయినవారిలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, శ్రీను, భీమేష్, రమేష్ ఉన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే బొజ్జు



ఖానాపూర్,ఏప్రిల్ 1(వుదయం విలేఖరి) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడిఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టింది.ఈ పథకాన్ని నియోజకవర్గంలోని పలు మండలాలలో మంగళవారం రోజున ఎమ్మెల్యే ప్రారంభించారు.కాగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జన్నారం పట్టణంలోని జిసిసి గోదాం రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జు ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలకు సన్న బియ్యాన్ని అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్,ఏఎంసీ ఛైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ,కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని రాజశేఖర్,ఇసాక్,తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



గద్వాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు మంగళవారం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక%శీ%గా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను, సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. నిత్యం ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ బీట్ సిబ్బందిని పెంచి పట్టణంలో ఎలాంటి నేరాలు జరగకుండా నిఘా పెంచాలని, పగలు వేళల్లో తిరిగే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అలర్ట్ గా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలు కోర్టు అనుమతి తీసుకొని డిస్పోజల్ చెయ్యాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పి వై మోగిలయ్య, సిఐ టి. శ్రీను ఉన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి.

## జిల్లా కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ





నారాయణపేట టౌన్ ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ధ్యేయమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఏడో వార్డులోని అశోక్ నగర్ లోని చౌక ధర దుకాణం నెం.37లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఐదు మంది లబ్ధిదారులకు సన్న బియ్యం సంచులను తూకం వేసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళాలకు అమ్ముకున్నారన్నారు. పేదలకు దొడ్డు బియ్యం ఉపయోగపడటం లేదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ మంచి ఆలోచనతో పేదలందరికీ ఆకలి తీర్చుతూ నేడు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇదో చారిత్రక పథకమని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ పథకాన్ని కొనసాగించక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇవ్వడంతో తెలంగాణ రైతులు దేశానికి కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలకు బియ్యం అందించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణం కు వచ్చిన మహిళలను బియ్యం నాణ్యతను పరిశీలించాలని స్వయంగా ఎమ్మెల్యే మహిళలకు బియ్యాన్ని చూయించారు. ఇవే సన్న బియ్యంతో వండి పెడితే మరోసారి వచ్చి మీ అందరితో కలిసి భోజనం చేస్తానని ఎమ్మెల్యే కోరడంతో కార్యక్రమానికి వచ్చిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా రావాలన్నారు. అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ గతంలో ఇచ్చే దొడ్డిబియ్యం పక్కదారి పడుతుండడంతో పేదలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ సన్న బియ్యంను దళారులకు అమ్ముకోకుండా, బియ్యంను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,మార్కెట్ డైరెక్టర్లు బాయ్ శరణప్ప, తాహెర్ హుస్సేన్,ఆర్టీవో బోర్డు మెంబర్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మనోహర్ గౌడ్,సుధాకర్,మాజీ కౌన్సిలర్లు బండి రాజేశ్వరి,మహేష్, రమేష్, కోట్ల రవీందర్ రెడ్డి,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాపుగల్లులో పండుగ వాతావరణం లో సన్న బియ్యం పంపిణీ సంబరాలు



కోదాడ రూరల్ ఏప్రిల్ 1(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ డిసిసి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఎందరో పేదల ఆకలి తీరుతుందని దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కడుపునిండాలని ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని హుజూర్నగర్లో ప్రారంభించేందుకు కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని రామారావు డీలర్లు సత్యవతి, సతీష్, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణంను 32 వేల నగదు రెండు క్వింటాల 50 కిలోల బియ్యం.

## ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు.





ఖానాపురం ఏప్రిల్ 1 వుదయం ప్రతినిది.ఈనెల 6న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను పురస్కరించుకొని కళ్యాణ మహోత్సవ ఖర్చులను నిమిత్తం గ్రామంలోని తండాలోని నేటి వరకు 32 వేల రూపాయల నగదు రెండు క్వింటాల 50 కిలోల బియ్యం స్వామి కళ్యాణముకు భక్తుల నుంచి ప్రజల నుంచి విరాళాల రూపంలో అందినట్లు ఆలయ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరామ లింగేశ్వరస్వామి సహిత రామాలయం శివాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తెలుపుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవముకు భక్తులు ప్రజలు తమ వంతు తమకు తోచిన సహాయ సహకారాలను అందించి శ్రీ సీతారాముల కృపకు పాత్రులు కాగలరని కోరారు. స్వామికి విరాళాలు అందించిన కొంతమంది దాతలు కల్లూరి రమేష్ 3016లు, కొలుగురి లక్ష్మీరవీందర్ రావు2116లు, నాగిని వెంకన్న1016లు, నూనవతు రోజావెంకటేశ్వర్లునాయక్ 1016లు, తండా జ్యోతిశ్రీనివాస్ గౌడ్1016లు, కోదాటి స్వప్న వెంకటేశ్వర్ రావు1016లు వీరితో పాటు మరి కొంత మంది భక్తులు ఇచ్చిన నగదు మొత్తం నేటి వరకు 32 వేల రూపాయల నగదు,రెండు క్వింటాల 50 కిలోలు బియ్యం జమైనట్లు ఆలయ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గ్రామస్తులు పోల్సాని సంపత్ రావు, కోదాటి విద్యాసాగర్ రావు, వెన్ను సమ్మయ్య పోతరాజు కరుణాకర్, పోలె ఐలయ్య, చిర్ర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పేదవాడు కడుపునిండా భోజనం చేయడానికి ఉపయోగపడుతుంది : సూరంశెట్టి కిషోర్



మధిర ఏప్రియల్1 (వుదయం ప్రతినిధి) సిద్ధినేని గూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే చారిత్రక పథకం సన్న బియ్యం పథకం ఓపెనింగ్ చేయడం జరిగింది.సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయడానికి ఉపయోగపడుతుందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సూరం శెట్టి నాగభూషణం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మాజీ సర్పంచ్ వేమిరెడ్డి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ పులికొండ చిట్టిబాబు, మాజీ సొసైటీ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి, రేషన్ డీలర్ ఏడుకొండల అప్పారావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణంను పరామర్శించిన కమల్ రాజు



మధిర ఏప్రియల్ 1 (వుదయం ప్రతినిధి)మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.కారులో ప్రయాణిస్తున్న నాగభూషణం అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్,బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# పబ్లిక్,ప్రైవేట్,పీపుల్ పార్టనర్ షిప్(పి4) కు మోడల్ స్కూలు విద్యార్థి.



తిరుపతిజిల్లా, చంద్రగిరి, యర్రావారిపాలెం, ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి): మండలం లోని మోడల్ స్కూల్ లో9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.చిద్విలాస్ కలెక్టర్ ఉత్తర్వులు మేరకు చంద్రగిరి నియోజకవర్గ స్థాయిలో పి 4 కార్యక్రమానికి హాజరు అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బి టి శ్రీదేవి తెలిపారు. కె.చిద్విలాస్ విజయవాడ లో పి 4 కార్య క్రమానికి (మార్గదర్శి – భవిత బంగారం) హాజరై,ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడిన విషయాలు విద్యార్థికి ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.విద్యార్థులు అందరూ బాగా చదువుకొని,ఉన్నత స్థాయికి వెళ్లి , పేదలుకు మరింత సహాయం అందించాలని ప్రిన్సిపాల్ కోరారు.

# మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

రామగుండం, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసిన కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వంకు దరఖాస్తు అందజేయడానికి గడువు తేదీ ఏప్రిల్ 15 వరకు పొడగించినట్లు రామగుండం– 3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి సుదర్శనం తెలిపారు. దీనికోసం సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు.

# లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణి





రామకృష్ణాపూర్/ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి)ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో భాగంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ చౌక ధరల దుకాణంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీస్సులతో పట్టణ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరాలనే చారిత్రాత్మక ఫథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని ఉగాది, రంజాన్ పండుగల శుభ సందర్భంగా ప్రజా పంపిణి వ్యవస్థ ధ్వారా ప్రారంభించటం జరిగిందని, పేదవారికి పట్టేదన్నం పెట్టాలనే ఆలోచనలతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం గొప్ప ఆశయంతో కూడినదని, రాష్ట్రంలోని సుమారు ముడుకోట్ల మందికి ఆరు కిలోల బియ్యం అందజేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయే పథకం అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, క్యాతనపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ విద్యా సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్లసమ్మయ్య, పలిగిరి కనకరాజు, మాజీ ఎంపీపీ మహంకాళి శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

# నేటి నుండి ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు!



హనుమకొండ, ఏప్రిల్ 01(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో బీఏ ,బీకాం ,బీఎస్సీ 4,(నాలుగవ )సెమిస్టర్ ,6(ఆరవ) సెమిస్టర్ పరీక్షలు రెండవ తేదీ బుధవారం నుండి నిర్వహించబడుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. ఈ పరీక్షలు 2 నుండి 23 తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు పరీక్ష సమయానికి అర్థగంట ముందే చేరుకోవాలని పరీక్షల సమయంలో విద్యార్థులకు నీళ్ల వసతి, నిరంతరం కరెంటు వసతిని కల్పించామని పరీక్షలు రాసే విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ తీసుకొని రావాలని ఆమె పేర్కొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో యువతి పైన అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

**పాస్టర్ పగడాల. ప్రవీణ్ పోస్టుమార్టం రిపోర్ట్ ను బహిర్గతం చేయాలి.**




ఏప్రిల్ 1 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు బొమ్మ సురేందర్ గౌడ్ అధ్యక్షత వహించగా సమావేశానికి విశిష్ట అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి హాజరవడం జరిగింది
బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో ముదిరాజు కులానికి చెందిన యువతి పైన ఏడుగురు యువకులు అత్యాచారం చేయడం జరిగింది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాట్లాడారు ఇందులో భాగంగా మొన్నటికి మొన్న జరిగినటువంటి క్రిస్టియన్ పాస్టర్ పగడాల ప్రవీణ్ ది హత్యగా మేము అనుమానిస్తున్నా ము వెంటనే ఆయన యొక్క పోస్టుమార్టం రిపోర్టును బహిర్గతంగా ప్రజల ముందు పెట్టాలి లేదంటే స్త్రీల పైన జరిగే మానభంగాలు రాష్ట్రంలో జరిగే అటువంటి హత్యలు కు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించవలసిందిగా కోరుచున్నాము రాబోవు రోజులలో మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పొన్నం బిక్షపతి గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు.

**ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య.**
**నిర్బంధాన్ని ప్రయోగిస్తే విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు.**
**రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలి.**
**హెచ్ సి యు భూములను, అడవులనుపరిరక్షించుకుందాం.**




ఏప్రిల్ 1 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. ములుగు :- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం బాలు అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం లో సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి, ఎల్ రవి మాట్లాడుతూ మా పాలనలో నిర్బంధాలు ఉండవని నా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజాపాలనలో ప్రజలకు విద్యార్థులకు గోడును వెలిబుచ్చే అవకాశం కల్పిస్తామని సింహాసనం ఎక్కి గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేయగా దానిని విద్యార్థులు అడ్డుకుంటే అర్ధరాత్రికి రాత్రే విద్యార్థులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు అదేవిధంగా విద్యార్థుల ఫోన్లు లాక్కొని విద్యార్థులను రిమాండ్ కు తరలించడం అనేది హేయనీయమైన చర్య అని అన్నారు తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు భరత్, యుగెంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు...




కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించగా సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఏప్రిల్ 6వ తేదీన జరగబోయే శ్రీ రామ నవమి ఉత్సవాల వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకే మజ్జిగ పంపిణీ



జన్నారం,ఏప్రిల్ 1(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలో యువ నాయకులు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గత ఐదు వారలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. వేసవి కాలంలో ప్రతి మంగళవారం వార సంతకు వచ్చే ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నాట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్,సామాజిక కార్యకర్త కొత్త శ్రీనివాస్ గుప్తా, యువజన సంఘం నాయకులు కుమార్, గంగన్న యాదవ్, ప్రశాంత్, విజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం

**సాంఘిక సంక్షేమ గురుకులమా లేక ఖైదీలు ఉండే జైల**
**నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్**
**మీడియాపై దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్**
**ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి**






భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 01( వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్నారని తల్లిదండ్రుల నుంచి వస్తున్న ఆరోపణలు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని ప్రజల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. పాఠశాలలో ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయని ప్రజలు కోరుకుంటున్నారు.

# సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుంది



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) ప్రతి పేదవారు సన్న బియ్యం తినాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం డోర్నకల్ మండలం లోని ములకలపల్లి,చిలుకోడు, గ్రామాలలో, ఉన్న రేషన్ షాపులలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమంతులు తినే సన్న బియ్యం పేదలు కూడా తినే రోజులు వచ్చాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులతో చర్చించి ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు పండుగ పూటే కాకుండా ప్రతిరోజు సన్న బియ్యం తినాలని ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని, సన్న బియ్యం పథకం చరిత్రలో మిగిలిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగదీష్, కాసం శేఖర్, స్థానిక రేషన్ షాప్ డీలర్లు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం



వరంగల్ ఏప్రిల్ 1 ( వుదయం ప్రతినిధి ) :యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకు చెందిన వెల్దే వినయ్ – ప్రసన్న దంపతుల కుమార్ వెల్దే మైత్రి మల్లేశ్వరి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు వెల్దే వినయ్ – ప్రసన్న , సోదరి వెల్దే మహాలక్ష్మిల సహకారంతో మల్లికాంబ మనోవికాస కేంద్రం హనుమకొండలో ఉన్న మానసిక విభిన్న ప్రతిభావంతులకు 392వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దే వినయ్, వెల్దే ప్రసన్న, వెల్దే మహాలక్ష్మి, వెల్దే మైత్రి మల్లేశ్వరి, నేరెళ్ళ రవికుమార్, సామాజిక సేవకుడు టీ.వి అశోక్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హెచ్ సి యు ఏ ఐ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు.

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్.**



ఏప్రిల్ 1 భూపాలపల్లి వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రెస్క్లబ్లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ చలో చలో హెచ్ సి యు ఏ ఐ ఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపువేరకు విజయవంతం చేయాలని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
హెచ్ సి యు భూములు లీజుకు ఇవ్వడం విరమించుకొని ఆ భూమిని యూనివర్సిటీ పేరుపైన రిజిస్ట్రేషన్ చేయాలి ఏఐఎస్ఎ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో భూములు ఉన్నప్పటికీ కేవలం సెంట్రల్ యూనివర్సిటీ భూముల పైననే ముఖ్యమంత్రి కన్ను పడడం దారుణం ఉన్న యూనివర్సిటీలను డెవలప్మెంట్ చేయకపోగా భవిష్యత్ తరాల విద్యార్థులకు భరోసాను కోల్పోయే విధంగా ముఖ్యమంత్రి తీరు పైన ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది ఉన్న భూములను కార్పొరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వడం కోసం ప్రయత్నలు చేస్తున్నతీరు దారుణం విద్యా వ్యవస్థను ఎప్పటికప్పుడు భ్రష్టు పట్టించే విధంగా ప్రవర్తించే తీరు విద్యార్థులకు అనేక ఇబ్బందుల పాలు చేస్తుంది ఎంతో మంది ఉన్నతమైనటువంటి యువతను తయారు చేసినటువంటి సెంట్రల్ యూనివర్సిటీ ఈరోజు పోలీసుల బలగాలతో నిండిపోయి విద్యార్థుల పైన పోలీసుల ఆధీనంలోకి యూనివర్సిటీ వెళ్ళిపోయింది కారణం ముఖ్యమంత్రి ఆదేశాలు తక్షణమే పోలీసు బలగాలను వెనుక వెళ్లాల్సిందిగా అదేవిధంగా కార్పొరేట్ వ్యవస్థకు లీజుకు ఇవ్వాలనుకున్నటువంటి ముఖ్యమంత్రి హెచ్ సి యు భూములను లీజు కు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని అదేవిధంగా హెచ్ సి యు భూములను తక్షణమే యూనివర్సిటీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించాలని అప్పుడే భవిష్యత్తులో యూనివర్సిటీ భూములకు ఎలాంటి ఇబ్బందులు రావాలని ఐసాగా రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది తక్షణమే ముఖ్యమంత్రి గారు స్పందించి విద్యార్థుల భవిష్యత్తు భవిష్యత్ తరాల యొక్క భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ భూములలో లీజుకిచ్చే ఆలోచన మానుకోవాలని లేదంటే తక్షణమే ఉధృతమైన ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు అదేవిధంగా రేపు ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎవిద్యార్థి సంఘంగా చలో హెచ్ సి యుకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డానియల్ శంకర్ అంకుష్ పాల్గొన్నారు.

# కార్మికుడు అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ధన్వాడ ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో మంగళవారం అమాలి కార్మికుడు కొల్లంపల్లి ఆంజనేయులు అకస్మాత్తుగా మృతి చెందాడు ఆయన అంత్యక్రియలకు భావన కార్మిక సంగం తరపున 6500 ఆర్థిక సాయం భార్య బిడ్డలకు అందించారుఅందించారు సిఐటియు జిల్లా నాయకులు పి వెంకటేష్ మాట్లాడుతూ ఆంజనేయులు నిరుపేద కుటుంబమని అందుకు ప్రభుత్వము అన్ని విధాలుగా ఆయనని ఆదుకోవాలని ఆయన అన్నారు మరియు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నీ రెడ్డి భాను ఉపాధ్యక్షులు నీలి కథలప్ప కార్యదర్శి బాలస్వామి గోపి కురుమయ్య బోయిన్పల్లి రాములు నరసింహులు బాల నరసింహులు తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# గ్రూప్-1లో ర్యాంక్ సాధించిన మండల వాసి



జన్నారం,ఏప్రిల్ 1(వుదయం విలేకరి) జన్నారం మండలం పొన్కల్ గ్రామానికి చెందిన నగురు హరిదాస్- భాగ్యలక్ష్మి దంపతుల మూడవ కుమారుడు అనిల్ కుమార్ ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాలలో 161 ర్యాంకు సాధించారు.అనిల్ పదవ తరగతి వరకు జన్నారం ఎస్ఆర్ఆర్ పాఠశాలలో చదివాడు. ఇంటర్మీడియట్ కరీంనగర్ లో పూర్తిచేసి బీటెక్ హైదరాబాదులో చదివాడు.గ్రూప్ 2,3 లలో కూడా మంచి ర్యాంక్ లు సాధించిన అనిల్ కుమార్ గతేడాది గ్రూప్-4కు ఎంపికై ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.కాగా అనిల్ ను పలువురు నాయకులు,మండలవాసులు అభినందించారు.అనిల్ తండ్రి హరిదాస్ ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ అయిదేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందాడు.

# అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వార సన్నబియ్యం

## తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం



మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడ%శీ% రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం,

రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నరైంహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషుపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు

# వుదయం వార్త కథనానికి స్పందన

జగిత్యాల మార్చి 01(వుదయం ప్రతినిధి): 1962 సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం అనే శీర్షిక ను వుదయం పత్రిక ప్రచురించిన వరుస కథనా లకు ప్రభుత్వం స్పందించి ఉద్యోగు లకు జీతాలను వారి వారి అకౌంట్లో జమ చేసింది.వుదయం వరస కథనాలతో ప్రభుత్వం స్పందించి జీతాలు చెల్లించడంతో 1962 సిబ్బంది వుదయం దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


వుదయం

మూడు నెలలుగా జీతాలు చెల్లించని ప్రభుత్వం

- 1962 పశువైద్య సిబ్బంది అరి గోస
- వేతనాలు రాక సమస్యలు ఎదుర్కొంటున్న సిబ్బంది
- ఉద్యోగాలను వదిలి వెళ్లిపోతున్న 1962 సిబ్బంది

# సన్న బియ్యం పేద ప్రజలకు వరం



అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 01: (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని అన్నిపంచాయతీలలో రేషన్ దుకాణాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు జారె ఆదినారాయణ ఆదేశానుసారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరకాల లక్ష్మారెడ్డి, చెరుకూరి రవి, నేలపట్ల శ్రీనివాస్ రెడ్డి, గడ్డిపాటి వెంకటేశ్వరావు, చిలుకూరి శ్రీనివాసరెడ్డి, గుడిమెట్ల శీను, అచ్చిన అప్పారావు, రామిరెడ్డి, కోటేశ్వరరావు, సురేష్, నరసింహారావు, చెన్నారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు...

# విదేశీ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం...



జగిత్యాల ఏప్రిల్ 01(వుదయం ప్రతినిధి) విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆసక్తి కలిగిన పేద విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోంది ఆర్థికంగా ఉన్న వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల విదేశీ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవడానికి వీలుగా సర్కారు అవకాశాలు కల్పిస్తున్నదని తెలంగాణ విద్యార్థుల పోషక సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు హరి అశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం తెలిపారు

ఆన్ లైన్ లోలి

విదేశాల్లో విద్యనభ్యసించాలను కునేవారు ఆన్ లైన్ లో www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి ప్రస్తుతం ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యింది ఇతర విద్యార్థులకు త్వరలో తేదీలు ఖరారు కానున్నాయి

ఏయే దేశాల్లోలి...

మెడిసిన్ ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ సైన్స్ వ్యవసాయ నర్సింగ్ సోషల్ సైన్స్ విభాగాల్లో పిజీ పి హెచ్ డి కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉంది అమెరికా ఆస్ట్రేలియా బ్రిటన్ కెనెడా సింగపూర్ జర్మనీ న్యూజిలాండ్ జపాన్ ఫ్రాన్స్ దేశాల్లో విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరే వీలుంటుంది

ఇవి జత చేయాలిపదో తరగతి ఇంటర్ డిగ్రీ బిటెక్ ధ్రువ పత్రాలు పాస్పోర్ట్ వీసాలు జత చేయాలి యూనివర్సిటీ అనుమతి పొందిన ఎఫ్ 1 కాపీ జీఆర్ఈజీ మాట్ టోఫెల్ ఐ ఈ ఎల్ టి ఎస్ బ్యాంకు ఖాతా వంటివి జత చేసి సమర్పించాల్సి ఉంటుందని హరి అశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం వివరించారు

# రాజీవ్ యువ వికాసం కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్...

కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జీవో ఎంఎస్ నెంబర్ 7 తేదీ 25 3 2025 ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబిసి ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీ వర్గాల అభివృద్ధి కొరకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇట్టి పథకంలో లబ్ధి పొందుటకు ఇప్పటి వరకే మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత డాక్యుమెంట్లను దరఖాస్తు ఫారంతో సహా కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రం నందు కార్యాలయ పని వేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తేదీ 14 4 2025 లోపున సమర్పించగలరు ఇంకా దరఖాస్తు చేసుకొని ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన (తర్వాత జారీ చేయబడింది) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) పట్టాదారు పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాలకు) సదరం సర్టిఫికెట్ (పిడబ్ల్యూడిసి కోసం) పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ వ్యాలేబుల్ గ్రూప్ సర్టిఫికెట్ దుర్బల సమూహ ధ్రువీకరణ పత్రం (మండల స్థాయి కమిటీ ద్వారా ధ్రువీకరించబడింది) పత్రములతో మున్సిపల్ కార్యాలయంలోని సేవా కేంద్రం నుండి దరఖాస్తు చేసుకోగలరని కమిషనర్ మారుతి ప్రసాద్ తెలియజేశారు

# ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీ...



కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య తో కలిసి గుడ్డపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరమాండ్ల సత్యనారాయణ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి మాజీ కేడీసీసీ డైరెక్టర్ గంగాధర్ గౌడ్ మాట్ల సోమయ్య బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామ పరిధిలోని (లక్ష్మణ్ నాయక్ తండ) మాజీ సర్పంచ్ రాజు చిన్న అమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ధైర్యం చెప్పారు. వారితోపాటు హనుమంత్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్సీ

సిర్పూర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి):కాగజ్‌నగర్ పట్టణం ఇందిరా మార్కెట్ లోని రేషన్ షాప్ లో మంగళవారం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, జేసీ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లలు ప్రారంభించారు. ముందుగా కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు సన్న రేషన్ బియ్యం అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని అన్నారు.

# సన్న బియ్యం పంపిణీ: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కరీంనగర్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి):చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో మొదటిసారిగా నర్సింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఆది చెప్పారు.

# వీర భద్రేశ్వర స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవం

ఆందోల్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): పెద్దశంకరంపేట మండలం గొట్టి ముక్కుల గ్రామంలో వీరభద్రేశ్వర స్వామి దేవాలయం 8వ వార్షికోత్సవము 2వ తేది బుధవారము ధీపారధన, రాత్రి భజన కార్యక్రమము జరుప స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంఎర చైత్ర మాస శు? (చవితి) 3వతేది గురువారము రోజున ఉదయం 7-00గం?లకు స్వామి వారి ఆభరణములు ఊరేగింపు, ఉ? 10-00 గం?లకు అభిషేకం, జెండా అవిష్కరణ జరుగునని కృష్ణ చారి తెలిపారు.

# ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటా:

సంగారెడ్డి, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి మంగళవారం వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు.

# ప్రభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మక్తల్, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి):మక్తల్ పట్టణంలోని యాదవ నగర్ లో వెలసిన వీరభద్రస్వామి జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు మంగళవారం ప్రభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రక నిర్ణయం: ఎమ్మెల్యే

దేవరకద్ర, ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): పేద ప్రజలకు కొరకు చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రక నిర్ణయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంలోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ధనిక ప్రజలకు సమానంగా పేద ప్రజలు సైతం ఇక సన్న బియ్యం భోజనం చేస్తారని అన్నారు.

# రాజన్న కోవెలలో సాధారణ భక్తుల సందడి

వేములవాడ,ఏప్రిల్01(వుదయం ప్రతినిధి): వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి గుడిలో మంగళవారం సాధారణ భక్తుల సందడి వాతావరణం నెలకొంది. ముందుగా కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత, కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. శివ కళ్యాణ మహోత్సవాలు రాజన్న గుడిలో ప్రారంభమైన విషయం అందరికి తెలిసిందే.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల వెంకటేష్

## లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ఏప్రిల్ 1 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి పట్టణంలో అగ్ని ప్రమాదానికి గురై ఆర్థికంగా లక్షలాది రూపాయలు నష్టపోయిన ఆర్యవైశ్యులు రాకేష్ కుటుంబ సభ్యులను మంగళవారం ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకుని కాలిపోయిన షాపులను పరిశీలించి లక్ష రూపాయల ఆర్థిక సాయం తక్షణమే అందజేశారు. అభ్యుదయవాదులు,

సామాజికంగా ఆర్థికంగా బలమైన వారు పేదలను ఆదుకోవాలని అందరికీ అండగా ఉండే వారు ఇబ్బంది పడ్డప్పుడు వారికి సహకారం అందించాలని ఉప్పల వెంకటేష్ కోరారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, ఆర్యవైశ్య మహాసభ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి కల్మచర్ల రమేష్, అదనపు కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షుడు ప్రసాద్, పట్టణాధ్యక్షుడు శేఖర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచాని బాలకృష్ణ, నాయకులు మధు, సూర్య ప్రకాష్ రావు, జంగయ్య, గణేష్, రమేష్, భగత్ సింగ్, కాజా, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి ఏప్రిల్ 01 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన 106 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు 25 లక్షల 47 వేల 500 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయి రెడ్డి మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు


# సన్న బియ్యం పంపిణీ పథకంతో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో మంగళవారం ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ పథకం దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ అయిలాపూర్ చిన్న మెట్టుపల్లి గ్రామాలలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని ఇది పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి మాజీ ఎంపీటీసీ సభ్యులు గుగ్గిళ్ళ సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్ నగునూరి గంగాధర్ గౌడ్ రామకృష్ణ ముక్కెర రాజేష్ గడ్డం హనుమక్క పద్మ కాంగ్రెస్ పార్టీ చిన్న మెట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్మూర్ గంగాధర్ లక్పతి రెడ్డి ఏఎంసి డైరెక్టర్ బోల్లె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు





# బిజినెస్





# కొత్త ఆర్థిక సంవత్సరం

## నష్టాలతో స్టాక్ మార్కెట్లు ప్రారంభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కొత్త ఆర్థిక సంవత్సరాన్ని భారీ నష్టాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు సూచీల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా సూచీలు ఒత్తిడికి గురవుతున్నాయి. మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 450 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 23,400 మార్క్ వద్ద ఊగిసలాడుతోంది. ఉదయం 9:25 గంటల సమయంలో సెన్సెక్స్ 374 పాయింట్ల నష్టంతో 77,035 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 85 పాయింట్ల నష్టంతో 23,433 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, మారుతీ సుజుకీ, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎంఅండ్ఎం, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 74.93 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 3,174 డాలర్ల మార్క్‌ను దాటింది. అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఎస్ అండ్ పీ సూచీ 0.55 శాతం, డౌజోన్స్ 1 శాతం మేర లాభపడ్డాయి. నాస్‌డాక్ మాత్రం ఫ్లాట్‌గా ముగిసింది. ఆసియా–పసిఫిక్ మార్కెట్లు నేడు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఎఎస్ఎక్స్ సూచీ 0.63 శాతం, జపాన్ నిక్కీ 0.58 శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 1.05 శాతం, షాంఘై 0.48 శాతం లాభంతో కదలాడుతున్నాయి.

# డిసెంబరు నాటికి విదేశీ అప్పులు

## రూ.61.38 లక్షల కోట్లు

గత డిసెంబరు చివరి నాటికి భారత విదేశీ అప్పులు వార్షిక ప్రాతిపదికన 10.7 శాతం పెరిగి 71,790 కోట్ల డాలర్లకు చేరాయని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. ప్రస్తు త మారకం రేటు ప్రకారం ఈ విలువ సుమారు రూ.61.38 లక్షల కోట్లు. 2023 డిసెంబరు నాటికి మన విదేశీ రుణ భారం 64,870 కోట్ల డాలర్లు (రూ.55.46 లక్షల కోట్లు)గా ఉంది. త్రైమాసిక ప్రాతిపదికన పోలిస్తే, 2024 సెప్టెంబరు చివరి నాటికి 71,270 కోట్ల డాలర్లుగా (రూ.60.93 లక్షల కోట్లు) ఉన్న విదేశీ రుణ భారం.. డిసెంబరు చివరికల్లా మరో 0.7 శాతం పెరిగింది. 2024 ముగిసేసరికి జీడీపీలో విదేశీ రుణభారం నిష్పత్తి 19.1 శాతంగా నమోదైంది. గత సెప్టెంబరు చివరినాటికిది 19 శాతంగా ఉంది. మన ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ కంపెనీలు, బ్యాంక్‌లు, ఇతర ఆర్థిక సంస్థలు, వ్యక్తులు విదేశీ రుణదాతల నుంచి సేకరించిన అప్పులన్నీ ఈ పరిధిలోకి వస్తాయి. గత ఏడాది చివరినాటికి మొత్తం విదేశీ రుణ భారంలో అత్యధికంగా డాలర్లలో తీసుకున్న అప్పు వాటాయే 54.8 శాతంగా ఉంది. రూపాయల్లో తీసుకున్న విదేశీ రుణ వాటా 30.6 శాతంగా, జపాన్ యెన్‌లలో తీసుకున్న అప్పు 6.1 శాతంగా, యూరోల్లో తీసుకున్న రుణాలు 3 శాతంగా ఉన్నాయి. 2024 సెప్టెంబరుతో పోలిస్తే డిసెంబరు చివరినాటికి మొత్తం విదేశీ రుణాల్లో కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల వాటా తగ్గగా.. ప్రభుత్వయేతర రంగాల వాటా పెరిగింది. మొత్తం విదేశీ రుణంలో ఆర్థికేతర సంస్థలు చెల్లించాల్సిన బకాయిల వాటా 36.5 శాతంగా ఉండగా.. సెంట్రల్ బ్యాంక్ మినహా డిపాజిట్లు స్వీకరించే బ్యాంకింగ్ సంస్థలు చెల్లించాల్సిన వాటా 27.8 శాతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం వాటా 22.1 శాతంగా, ఇతర ఆర్థిక సేవల సంస్థల వాటా 8.7 శాతంగా ఉంది.

# కొత్త వార్షికం మెడిసన్స్ రేట్లు ఘనం..!

బిజినెస్ : ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా అనేక ముఖ్యమైన మెడిసిన్స్ ధరలు మళ్లీ పెరగబోతున్నాయి. కొత్త ఎంఆర్‌పి రేట్లు రానున్నాయి.. పాత ఎంఆర్‌పి రేట్లను ఉపసంహరించుకోనున్నారు. రక్తపోటు, చక్కెర, గ్యాస్, జ్వరం, వాంతులు, రక్తం పలుచబరిచే మందులు, ఉబ్బసం, స్కిజోఫ్రెనియాతో సహా మానసిక మందులతో పాటు ఎయిడ్స్ వంటి వ్యాధులకు ఉపయోగించే అనేక మందులు ధరలు పెరగనున్నాయి. మందుల ధరలు 1.74 శాతం పెరగనున్నాయి.

వార్షిక మార్పు

టోకు ధరల సూచికకు అనుగుణంగా మెడిసిన్స్ ధరలలో ఈ వార్షిక మార్పును జాతీయ ఔషధ ధరల ప్రాధికార సంస్థ ఆమోదించింది. 2013 నాటి కేంద్ర ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు ప్రకారం . ఔషధాల కోసం కొత్త ధరల పెంపు పరిమితిని నిర్ణయించడం జరుగుతోంది. ఈ ధరల పెరుగుదల మొత్తం 748 ముఖ్యమైన మందులు , వాటి వివిధ ప్యాకేజింగ్ , ఫార్ములేషన్‌లకు వర్తిస్తుంది.

మారుతున్న ఎంఆర్‌పి లు

మందులే కాదు, స్టెంట్లు సహా వివిధ కార్డియాక్ , ఆర్థోపెడిక్ ఇంప్లాంట్ల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఏప్రిల్ 1 తర్వాత, ఔషధ కంపెనీలకు కొత్తగా పెరిగిన ఎంఆర్‌పి లతో మందులను మార్కెట్ చేయడానికి , పాత ఎంఆర్‌పి లతో ఉన్న మందులను మార్కెట్ నుండి ఉపసంహరించుకోవడానికి కూడా గ్రీన్ సిగల్ ఇవ్వబడింది.

స్టెరాయిడ్స్ యాంటిబయాటిక్స్ రేట్లు కూడా

మందులలో పాముకాటు , మార్ఫిన్ వంటి క్యాన్సర్ రోగులకు నొప్పి




నివారణ మందులు ఉన్నాయి. అనేక ముఖ్యమైన స్టెరాయిడ్లు ముఖ్యమైన యాంటీబయాటిక్స్ కూడా ఉన్నాయి. వీటిన్నిటి రేట్లు పెరగనున్నాయి.

విటమిన్ టాబ్లెట్స్ కూడా..

ఈ ముఖ్యమైన మందుల జాబితాలో పారాసెటమాల్ వంటి సాధారణంగా ఉపయోగించే అనేక మందులు ఉన్నాయి. అదనంగా, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి ఉపయోగించే అజిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్, రక్తహీనత నిరోధక మందులు, విటమిన్లు, ఖనిజాలు , కొన్ని స్టెరాయిడ్లు ఉన్నాయి. వీటన్నిటి రేట్లు కూడా పెరగనున్నాయి.

# తొలిసారిగా వందేభారత్ రైలు..

## 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ–కాత్రా–శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా– కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు. దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాత్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాత్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు. కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడువునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ–49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

# రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న గోల్డ్.. ఈ రోజు తులం ఎంతుందంటే..?

గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. నగరంలో 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. ప్రస్తుతం గోల్డ్ ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా మారిపోయింది. దీంతో పసిడి ధరలు చుక్కలనంటుతున్నాయి. రోజు రోజుకూ బంగారం ధరలు ఏమాత్రం తగ్గకుండా దూసుకెళ్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. 2014 చివరి త్రైమాసికంలో బంగారం ధరలు తగ్గడంతో ఒక్కసారిగా భారీ డిమాండ్ ఏర్పడింది. ఈరోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,192 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 8,426లుగా ఉంది. అలాగే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ. 6,895లుగా ఉంది. బంగారంతో పాటు వెండికి సైతం డిమాండ్ భారీగానే పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. బంగారం ధరలు. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.84,410, 24 క్యారెట్ల ధర రూ.92,070 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91.920 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.83,410, 24 క్యారెట్ల రేటు రూ.90,990 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.84,260, 24 క్యారెట్ల ధర రూ.91,920 గా ఉంది.

# వాహనాల మాయాజాలం..

## తగ్గిన పెట్రోల్, డీజిల్ డిమాండ్!

ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వడం, ఆదాయపు పన్నులో మినహాయింపు ఇవ్వడం వెనుక ఉన్న ప్రభుత్వ ఉద్దేశ్యం దాని ప్రభావం ఇప్పుడు నిజంగా కనిపిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరగడం వల్ల దేశంలో పెట్రోల్, డీజిల్ డిమాండ్ పై ప్రభావం చూపడం ప్రారంభమైంది. ఎస్‌బీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. దేశంలో పెట్రోల్, డీజిల్ వినియోగం గణనీయంగా తగ్గింది. ఫిబ్రవరి 2025లో పెట్రోల్ వినియోగం 12 నెలల కనిష్ట స్థాయికి, అలాగే డీజిల్ వినియోగం 5 నెలల కనిష్ట స్థాయికి చేరుకుంది. నివేదిక ప్రకారం.. ఫిబ్రవరి 2025లో దేశంలో 31 లక్షల టన్నుల పెట్రోల్ వినియోగించగా, డీజిల్ వినియోగం 71 లక్షల టన్నులు. జనవరి 2025 డేటాతో పోలిస్తే ఫిబ్రవరిలో పెట్రోల్ వినియోగం 5.4 శాతం తగ్గింది. అదే సమయంలో డీజిల్ వినియోగం 5.1 శాతం తగ్గింది. అయితే గత ఏడాది ఫిబ్రవరి గణాంకాలతో పోలిస్తే, పెట్రోల్ వినియోగం 3.5 శాతం పెరగగా, డీజిల్ వినియోగం 1.2 శాతం తగ్గింది. దేశంలో సీఎన్‌జీ, హైబ్రిడ్, ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు పెరగడం వల్ల పెట్రోల్ డిమాండ్ తగ్గడానికి ప్రధాన కారణం. 2024 సంవత్సరంలో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలలో 27 శాతం వృద్ధి కనిపించింది. డీజిల్‌ను ప్రధానంగా రవాణా అవసరాలకు ఉపయోగిస్తారు. ఈ రంగంలో తక్కువ మోటారు వాహనాల (%వావీఎ%) విభాగంలో పెద్ద సంఖ్యలో ప్రజలు విద్యుత్ వైపు మళ్లారు. దీనివల్ల డీజిల్ డిమాండ్ తగ్గింది. అదే సమయంలో ట్రక్, బస్సు విభాగంలో సీఎన్‌జీ, ఎన్ఎన్‌జీ మొదలైన విద్యుత్, ప్రత్యామ్నాయ ఇంధనాల వాడకం పెరుగుతోంది. అదే సమయంలో రైల్వేల డీజిల్ వినియోగం కూడా తగ్గింది. భారతదేశం ఇప్పటికీ ప్రతి సంవత్సరం తన పెట్రోలియం అవసరాలలో ఎక్కువ భాగాన్ని దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి అంటున్నారు. పెట్రోలియం కోసం దిగుమతులపై మన ఆధారపడటం 87 శాతానికి పైగా పెరిగింది.

# తెలంగాణ గ్రీన్ మొబిలిటీ విజన్‌లో భాగమైన 'విజ్జీ'

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ మొబిలిటీ విజన్‌లో భాగంగా డెలివరీ పార్ట్‌నర్ సంస్థ 'విజ్జీ' పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం తగ్గించేందుకు తన వంతుగా తమ రైడర్లకు ఇంధన వాహనాలకు బదులుగా ఈవీ బైక్‌లను అందించింది. గచ్చిబౌలిలోని కపిల్ టవర్స్‌లోని 'విజ్జీ' ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ రైడర్లకు తాళాలను అందించి, జెండా ఊపి ఈవీ బైక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయేష్ మాట్లాడుతూ ఈవీ వాహనాల విప్లవంలో తెలంగాణ ముందుందని, ప్రభుత్వం ఈవీ వాహనాలకు అనేక రాయితీలను ఇస్తుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ, ఈవీ విప్లవంలో 'విజ్జీ' భాగమైనందుకు జయేష్ అభినందించారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రధాన నగరాల్లో 'విజ్జీ'కు 15 వేల మందికి పైగా రైడర్లు ఉన్నారు. తొలి దశలో భాగంగా 200 ఈవీ బైక్‌లను రైడర్లకు 'విజ్జీ' అందించింది. విజ్జీ సీఈఓ బి.రవిచందర్ రెడ్డి, సీఎస్ఓ కంకణాల అభిషేక్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ ఏడాది 6.5 శాతం వృద్ధి..!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26లో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఇవై ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. 2024–25లో 6.4 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేఇసంది. "ఎన్ఎస్ఓ గణంకాల ప్రకారం.. 2024–25లో 6.5 శాతం వృద్ధి నమోదవ్వాలంటే గడిచిన జనవరి–మార్చి త్రైమాసికంలో జిడిపి 7.6 శాతం పెరగాలి. దీన్ని సాధించాలంటే ప్రయివేటు తుది వినియోగ వ్యయం వృద్ధి 9.9 శాతంగా ఉండాలి. ఈ స్థాయిలో ఇటీవలి సంవత్సరాల్లో వృద్ధి నమోదు కాలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ మూలధన వ్యయం పెరగాల్సి ఉంది." అని ఇవై తెలిపింది. ప్రభుత్వం విద్యపై చేస్తున్న వ్యయాలు ప్రస్తుతం జిడిపిలో 4.6 శాతంగా ఉండగా, 2048 నాటికి 6.5 శాతానికి పెంచాలని ఇవై నివేదిక సూచించింది. ఆరోగ్యంపై 2021లో జిడిపిలో 1.1 శాతానికి సమానమైన నిధులు ఖర్చు చేయగా, 2048 కల్లా దీన్ని 3.8 శాతానికి చేర్చాల్సిన అవసరం ఉందని ఇవై ఇండియా చీఫ్ పాలసీ అడ్వైజర్ డికె శ్రీవాత్సవ సూచించారు.

# నిస్వార్థ సేవకు ప్రతీక

పోలీసు పతాక దినోత్సవం పోలీసుల త్యాగాలను స్మరించుకోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన రోజు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో, ప్రజలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ క్రమంలో వారు అనేక సార్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతుంటారు. పోలీసు పతాక దినోత్సవం వారి ధైర్యసాహసాలకు, నిస్వార్థ సేవకు గుర్తుగా నిలుస్తుంది. నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్రమించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్గాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాఠా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది.

అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది.

# రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేదల పక్షపాతి ప్రభుత్వం అని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు రుణమాఫీ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేయడమే కాకుండా పేద ధనిక అనే తేడా లేకుండా అందరూ సమానమే అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా గొప్ప విషయమన్నారు కావున పేద మధ్యతరగతి ప్రజలు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా సన్న బియాన్ని పొందాలని కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గల్ఫ్ బోర్డు ద్వారా ఎక్స్గ్రేషియా మంజూరు...

**- టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు**



మెట్ పల్లి ఏప్రిల్ 01 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన దండ్ల శ్రీనివాస్ శ్రీనివాస్ గత కొద్ది రోజుల క్రితం దుబాయ్ లో ఆత్మహత్య చేసుకోగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గల్ఫ్ బోర్డు ద్వారా రావలసిన ఎక్స్గ్రేషియా 5 లక్షల రూపాయలను దండ్ల శ్రీనివాస్ భార్య అనిత అకౌంట్లో వేయించిన టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈసందర్భంగా ఆయన అధికారులు కలెక్టర్ ఆర్డిఓ తో మాట్లాడి త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరడంతో తక్షణమే స్పందించిన అధికారులు అనిత అకౌంట్లో 5 లక్షల రూపాయలు జమ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రాములు మండల మాజీ ఉపాధ్యక్షులు ఎలేటి జలపతి రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గోల్కొండ రమేష్ బీడీసీ చైర్మన్ మోహబూబ్ ఖాన్ మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు వరద సురేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైనేని రాజేందర్ పేస్ డైరెక్టర్ మసుల చిన్నయ్య మిట్టపల్లి మహేష్ మసుల బుచ్చిరెడ్డి గంధం రాజేందర్ దండవేణి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# రాములవారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్ లో దూసుకుపోతున్న కరీంనగర్ రీజియన్...

**- లాజిస్టిక్స్ ఎటిఎం రామారావు**



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన ముత్యాల తలంబ్రాల బుకింగ్ లో కరీంనగర్ రీజినల్ మెజాస్టిక్ దూసుకుపోతుందని కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం రాముల వారి కళ్యాణ తలంబ్రాలను కళ్యాణం కన్నా ముందు 6 నెలల నుండి గోటితో ఓలిచిన ప్రత్యేక తలంబ్రాలు అలాగే రెండు ముత్యాలు ప్రత్యేక విశిష్టత ఇంతటి విశిష్టత ఉన్న కళ్యాణ ముత్యాల తలంబ్రాలను మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరూ కూడా శ్రీ భద్రాద్రి సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకుంటున్నందుకు అలాగే కార్గో లాజిస్టిక్స్ సేవలను ఆదరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు అలాగే ఇప్పటి వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 6000 రాములోరి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ అయినవి కావున భద్రాచలంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6న జరగబోవు శ్రీ సీతారాముల వారి కల్యాణాన్ని పురస్కరించుకొని అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఎటిఎం రామారావు తెలిపారు ఇందుకుగాను ఒక్కొక్క ప్యాకెట్ కు 151/- రూపాయలు ఆన్లైన్ లేదా అన్ని బస్టాండ్ కార్గో సెంటర్లు ఏజెంట్ కౌంటర్ల వద్ద గాని బుక్ చేసుకోవచ్చునన్నారు కావున ప్రజలందరూ స్వామివారి కళ్యాణ తలంబ్రాల ద్వారా సీతారామ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఇట్టి తలంబ్రాలు బుకింగ్ కొరకు భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కరీంనగర్ : 91542 98581 ఆర్ ఎం ఈ కరీంనగర్: 9154298561 గోదావరిఖని : 91542 98554

# అంబేద్కర్ విగ్రహం తొలగించొద్దు...



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ పక్కన తీన్ రాస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలనుకోవడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు అన్నారు కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి దివంగత కాకా వెంకటస్వామి ఆర్థిక సహాయంతో మంత్రి శ్రీధర్ బాబు తోడ్పాటుతో మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ బడికెల రాజలింగం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు భారతజాతి గర్వించే అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడమంటే అన్ని వర్గాల ప్రజలను ముఖ్యంగా దళిత సమాజాన్ని అవమానించడమే అవుతుందదన్నారు ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు రామగుండం రాజీవ్ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి మరో చోట ఏర్పాటు చేసే ప్రతిపాదనను విరమించుకోవాలన్నారు ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈసమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ రాష్ట్ర సంఘ నాయకులు బలిజ రాజారెడ్డి ఉయ్యాల నర్సయ్య రాస భూమయ్య డివిజన్ అధ్యక్షులు ఉయ్యాల శోభన్ పొట్ట లక్ష్మణ్, గురుమంతుల సత్తయ్య బలిజ సంతోష్ కుమార్ సామర్ల వేణుగోపాల్ సిరికొండ రాములు తదితరులు పాల్గొన్నారు

# నూతన విద్యుత్ స్తంభాలా ఏర్పాటుకు భూమి పూజ...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ 4వ వార్డులో 57 లక్షల 50 వేల రూపాయలతొ జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు చట్ట ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు పట్టణ అభివృద్ధికి ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు ఈకార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ క్యాదసు నాగయ్య క్యాదసు నవీన్ ఈశ్వర్ ఏడిఈ జవహర్ నాయక్ కలేం ఏఈ లు సతీష్ సంతోష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వాసికి హైదరాబాదులో సన్మానం...



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణానికి చెందిన కళాకారుడు కోరుట్ల బ్రాహ్మణ సేవా పరిషత్ ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్ కుమార్ ఆచార్యను హైదరాబాదులో జాతీయ సాహిత్య పరిషత్ నిర్వహణలో జరిగిన ఒక సాహిత్య కార్యక్రమంలో సన్మానించారు నితిన్ కుమార్ రాసిన కవితను కవిత సంకలనం పుస్తకంలో జాతీయ సాహిత్య పరిషత్ వారు ప్రచురించారు తనకు అవకాశం ఇచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ తను రాసిన కవితని నితిన్ కుమార్ కార్యక్రమానికి విచ్చేసిన ఆధితుల ముందు చదివి వినిపించగా జ్ఞాపిక శాలువా గ్రంథాలతో సత్కరించి అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సమాజ చైతన్య కవితలు రాయాలని నితిన్ కుమార్ ను కార్యక్రమానికి విచ్చేసిన నిర్వాహకులు వక్తలు ప్రోత్సహించే అభినందించారు

# నాయిని సురేష్ను సన్మానించిన కరంచంద్



మెట్ పల్లి ఏప్రిల్ 01 (వుదయం విలేఖరి) జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన నాయిని సురేష్ గౌడ్ ని మంగళవారం మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించిన టిపిసిసి నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి కరంచంద్ తో పాటు పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్ సింగని మారుతి న్యాయవాది సురభి అశోక్ పోల్కం శివ తదితరులు పాల్గొన్నారు

# చలివేంద్రం ప్రారంభం...



కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిట్యాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వార్డులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇట్టి చలివేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఆడెపు మధు సంఘ లింగం ఎతిరాజం నర్సయ్య 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ చిట్యాల లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం అన్నారు సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు జగిత్యాల పట్టణంలో 30వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని జగిత్యాల నియోజకవర్గంలో 86 వేల కార్డులు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యంతో ఉపయోగం ఉన్నాయన్నారు త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తామని సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు సన్న వడ్ల కు 500



బోనస్ ఇవ్వడంతో రైతులకు మేలు జరుగుతుందని జగిత్యాల పట్టణంలో 30 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ సివిల్ సప్లై జితేంద్రప్రసాద్ కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ లు ఆడువా ల జ్యోతి లక్ష్మణ్ గొలి శ్రీనివాస్ తాజా మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య నాయకులు ఎల్ జి రమేష్ గోపి ఆవారీ గంగాధర్ వద్నాల శ్రీనివాస్ భాస్కరరావు అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తా...

**- జగిత్యాల జిల్లా కేంద్రం నలువైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతుంది...**

**- ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేయడం నా బాధ్యత...**

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ మోతే రోడ్డు లో గల పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పని చేస్తున్నానన్నారు జగిత్యాల జిల్లా కేంద్రం నలు వైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని కాంగ్రెస్ పార్టీ హయాంలో గతంలో ఎస్సారెస్పీ ప్రాజెక్టులో భాగంగా జగిత్యాలలో 300 ఎకరాలలో కాడ ఏర్పాటు 1973 – 74లో చలిగల్ వాలంతరీ కేంద్రం 1980లో పోలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపనకు బీజం పడిందని జగిత్యాల పట్టణంలో 14 జోన్లలో 121 సర్వే నెంబర్లను మార్పు చేయడం జరిగిందని కాంక్రీట్ జంగల్ గా మారిన జగిత్యాలను పరిసర గ్రామాలను సైతం కలిపి అభివృద్ధి విస్తరణకు కృషి చేశానని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేయటం నా బాధ్యత అన్నారు.

రాష్ట్రంలో అతిపెద్ద ప్రాజెక్టు 4520 డబుల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ మల్యాల మండలం నూకపల్లి నర్సింగాపూర్ 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని గవర్నర్ ఆమోదం మాత్రమే మిగిలి ఉందన్నారు కేంద్ర పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను గతంలో కలిసి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్ కె కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో సర్వే పూర్తి అయిందని 350 కోట్లకు పైగా నిధులతో అధికారులు డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందన్నారు ప్రణాళిక ప్రకారం జగిత్యాల పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు మాస్టర్ ప్లాన్ ద్వారా రైతులకు ఎలాంటి నష్టం కలగదని అమృత్ స్కీం లో మూడు సంవత్సరాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని యుఐడిఎఫ్ ప్రకారం ఒక లక్ష జనాభా ఉన్న పట్టణానికి కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో అమృత్ స్కీం అమలు చేస్తూ నిధుల మంజూరయ్యాయన్నారు.

ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ క్యాదాసు నాగయ్య పద్మావతి పవన్ మల్లవ్వ తిరుమలయ్య కుసరి అనిల్ కోలగాని సత్యం శ్రీనివాస్ దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కోటేశ్వరరావు శ్రీరామ్ బిక్షపతి వెంకటేష్ శ్రీకాంత్ గట్టు రాజు మార రవిశంకర్ రహీం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలు...

మెట్ పల్లి ఏప్రిల్ 01 (వుదయం విలేఖరి): టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో గల టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ జన్మదిన వేడుకలను నిర్వహించిన వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా




ఉందని తెలిపారు ఈకార్యక్రమంలో స్టేట్ కిసాన్ సెల్ కోర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ఫిషర్మెన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి సేవాదళ్ స్టేట్ సెక్రెటరీ అందే మారుతీ కోరుట్ల యూత్ కాంగ్రేస్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ జాఫర్ గంగాధర్ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ...

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 15 నెలల్లో రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాకుండా ఐదు సంవత్సరాల



వెనక్కి తీసుకెళ్లిందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చీటీ వెంకట్రావు మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి సందయ్య నాయకులు ఫహీం సజ్జు చిత్తరి ఆనంద్ ప్రభాకర్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం


## ఉల్లిపాయలను వేసవిలో ఇలా తినండి..



ప్రతి ఒక్కరి ఇంట్లోని వంట గదిలో లభించే ఉల్లిపాయకు కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉంది. ఉల్లి పాయలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆహార రుచిని పెంచుతుంది. చాలా మంది ఉల్లి పాయని వివిధ రూపాల్లో తింటారు. అయితే వేసవిలో ఉల్లిపాయలను తినడం.. అది కూడా పచ్చి ఉల్లిపాయలు తినడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ప్రతి ఇంటిలోనూ పచ్చి ఉల్లిపాయలు తప్పనిసరిగా ఉంటుంది. ఉల్లిపాయలను వివిధ వంటకాల్లో ఉపయోగిస్తారు. ఆహారానికి అదనపు రుచిని పెంచడానికి ఉల్లిపాయలను వంటల్లో ఉపయోగిస్తారు. అయితే, చాలా మంది పచ్చి ఉల్లిపాయలను తింటారు. ఉల్లిపాయలను తరచుగా సలాడ్లలో ఉపయోగిస్తారు. ఉల్లిపాయలు లేని కూర రుచి ఉండదని.. తినడానికి కూడా ఇష్టపడరు కొందరు. మటన్, చికెన్ కూరల్లోనే కాదు పప్పు, పులుసు, వేపుడుల్లో కూడా ఉల్లిపాయలను ఉపయోగిస్తారు. అయితే వేసవిలో ఉల్లిపాయలను పచ్చిగా తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వేసవి నెలల్లో మధ్యాహ్న భోజన సమయంలో పచ్చి ఉల్లిపాయలు తినడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉల్లిపాయల్లో సోడియం, పొటాషియం, విటమిన్ సి, విటమిన్ ఇ, ఫోలేట్ వంటి వివిధ రకాల పోషకాలు ఉన్నాయని పోషకాహార నిపుణురాలు ప్రియా పలివాల్ అన్నారు. అందువల్ల ఉల్లిపాయలను సలాడ్‌గా తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. జీర్ణక్రియ మెరుగుదల వేసవిలో గ్యాస్, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తరచుగా సంభవించవచ్చు. పచ్చి ఉల్లిపాయలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇందులో చాలా డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరుస్తుంది. అంతేకాదు ఉల్లిపాయ కడుపును ఏ రకమైన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా రక్షిస్తుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. పచ్చి ఉల్లిపాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. అదనంగా శరీరాన్ని వైరల్, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. కనుక సలాడ్లలో పచ్చి ఉల్లిపాయలను చేర్చుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు చెప్పారు. చర్మానికి మంచిది ఉల్లిపాయల్లో సల్ఫర్, విటమిన్ సి ఉంటాయి. కనుక అవి చర్మానికి మేలు చేస్తాయి. చర్మపు చికాకును తగ్గించడానికి, మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. వేసవిలో అధిక చెమట, కాలుష్యం చర్మానికి హాని కలిగిస్తాయి. పచ్చి ఉల్లిపాయలు తింటే అవి చర్మాన్ని రిపేర్ చేస్తాయి

## ఈ డ్రింక్స్‌ని తాగి చూడండి..!

### కొలెస్ట్రాల్ దానంతట అదే తగ్గిపోతుంది..!



కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల గుండె సమస్యలు, రక్తపోటు, స్ట్రోక్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కానీ కొలెస్ట్రాల్‌ను సహజంగా తగ్గించుకోవచ్చు. నిమ్మరసం అల్లం, ద్రాక్ష రోజ్ మేరీ, ఆరెంజ్ పసుపు నీరు వంటి కొన్ని ప్రత్యేకమైన డ్రింక్ లు కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడుతాయి. కొలెస్ట్రాల్ అనేది రక్తంలో ఉండే ఒక ముఖ్యమైన కొవ్వు పదార్థం. శరీరం దాన్ని కొన్ని ముఖ్యమైన పనుల కోసం వాడుతుంది. కానీ అది అధికంగా ఉన్నప్పుడు గుండె సమస్యలు, రక్తపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అధిక కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యానికి హానికరం కావడంతో పాటు ఇతర రోగాల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను సహజంగా తగ్గించుకోవడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి నిమ్మ అల్లం నీరు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. నిమ్మలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. ఇవి రక్తంలో లిపిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతాయి. నిమ్మ రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా దోహదపడుతుంది. అల్లం యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో నిండివుంటుంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహకరిస్తుంది. రోజూ ఈ నీటిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. ద్రాక్షలో నరింగెనిన్ అనే సహజ పదార్థం ఉంటుంది. ఇది శరీరంలోని కొవ్వు కణాలను కరిగించడంలో సహాయపడుతుంది. ద్రాక్షలోని యాంటీ ఆక్సిడెంట్లు కూడా శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రోజ్ మేరీ అనే మొక్కలో యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడం ద్వారా ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ద్రాక్ష, రోజ్ మేరీ కలిపి తీసిన ఈ నీరు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఆరెంజ్‌లో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి రక్తంలో లిపిడ్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతాయి. పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఈ డ్రింక్ అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది.

కీర దోసకాయలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది. పుదీనాలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఈ డ్రింక్ తాగడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. అలాగే శరీరంలోని అసమతుల్యతలను సరిచేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఆపిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి శరీరంలోని కొవ్వు లిపిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతాయి. దాల్చిన చెక్కలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉండడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది. ఆపిల్, దాల్చిన చెక్క కలిపి తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు సహజంగా తగ్గుతాయి.

## గుమ్మడికాయ గింజల ప్రయోజనాలు



గుమ్మడికాయ గింజలు చిన్నవిగా కనిపించినా.. అందులోని పోషకాలు శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మెగ్నీషియం, జింక్, ఫైబర్, ప్రోటీన్ లాంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడం, చక్కెర స్థాయిలను తగ్గించడం, జీర్ణక్రియ మెరుగుపరచడం, గుండె ఆరోగ్యాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలను అందిస్తాయి. గుమ్మడికాయ గింజలు చిన్నవిగా కనిపించినా.. వాటిలో అనేక ఆరోగ్యకరమైన పోషకాలు ఉంటాయి. వీటిని తింటే శరీరానికి అవసరమైన కొవ్వులు, మెగ్నీషియం, జింక్ వంటి కీలక పోషకాలు లభిస్తాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ఆరోగ్యానికి ఏడు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. గుమ్మడికాయ గింజలు రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిలో అధికంగా ఉండే మెగ్నీషియం చక్కెర స్థాయిని నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ గింజలు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించుకోవచ్చు. గుమ్మడికాయ గింజలు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా డయాబెటిస్ నియంత్రణ సాధ్యమవుతుంది. గుమ్మడికాయ గింజలు చిన్నవిగా ఉండవచ్చు. కానీ వాటిలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని తినడం వల్ల శక్తి స్థాయిలు మెరుగుపడుతాయి. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. గుమ్మడికాయ గింజలు యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు, విటమిన్ E వంటి సమృద్ధిగా ఉండే పదార్థాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరంలోని వాపు తగ్గించడంలో సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు కణాలను రక్షించి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి వృద్ధాప్య సమస్యలను ఆలస్యం చేస్తాయి. హానికరమైన రోగాల నుంచి కాపాడుతాయి. గుమ్మడికాయ గింజలు మెగ్నీషియంలో పుష్కలంగా ఉంటాయి. మెగ్నీషియం అనేది శరీరంలో చాలా ముఖ్యమైన పోషకం. ఇది రక్తపోటును నియంత్రించడం, ఎముకల బలాన్ని పెంచడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం వంటి అనేక శరీర విధులకు అవసరం. రోజూ ఈ గింజలు తీసుకోవడం ద్వారా మెగ్నీషియం అవసరాలను నెరవేర్చుకోవచ్చు. గుమ్మడికాయ గింజలు ఫైబర్ సమృద్ధిగా కలిగి ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఫైబర్ జీర్ణాశయంలో బాగా పనిచేసి మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. అలాగే గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయ గింజలు నిద్ర సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతాయి. వీటిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే పదార్థం శరీరంలో సెరోటొనిన్, మెళటోనిన్ వంటి నిద్ర హార్మోన్ల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. దీంతో నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. గుమ్మడికాయ గింజలు పచ్చిగా లేదా కాల్చి తినవచ్చు. వీటిని సలాడ్‌లు, స్మూతీలకు జోడించి తింటే ఆరోగ్యకరమైన చిరుతిండి అవుతాయి. వీటిని నానబెట్టి లేదా మొలకెత్తించి తీసుకుంటే పోషకాలు మరింతగా అందుతాయి. దీని వల్ల శరీరం ఆహారంలోని పోషకాలను సులభంగా గ్రహించుకోగలదు. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల శరీరానికి ఇలా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

## అరటిపండు తింటే ఎన్ని లాభాలో...



అరటిపండు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది శరీరానికి శక్తినిచ్చి, జీర్ణక్రియను మెరుగుపరిచే అద్భుతమైన పండు. రక్తపోటు నియంత్రణ, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యానికి మేలు చేయడం వంటి అనేక లాభాలున్నాయి. అలాగే చర్మ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ప్రతి రోజు అరటిపండు తినడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ప్రతిరోజు అరటిపండు తినడం వల్ల ఆరోగ్యానికి కలిగే లాభాలు ఎన్నో. ఇది తేలికగా దొరికే పండు మాత్రమే కాదు.. ఆరోగ్యానికి చాలా మంచిది. అరటిపండు తీపిగా ఉండటంతో పాటు ఇందులో పోషకాలు కూడా చాలా ఉన్నాయి. వాటి వల్ల శక్తి పెరుగుతుంది. శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు అందుతాయి. అరటిపండు తినడానికి 8 ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. అరటిపండ్లలో సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) ఎక్కువగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. ఉదయం పూట లేదా వ్యాయామం ముందు తినడం ద్వారా మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది. ఇది సహజంగా శక్తిని అందించే పండు. ఫైబర్ ఎక్కువగా ఉండే అరటిపండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇందులోని పెక్టిన్, రెసిస్టెంట్ స్టార్చ్ ప్రేగుల కదలికలను సరిగ్గా ఉంచడం, మలబద్ధకాన్ని తగ్గించడం, ప్రేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ కోసం ఇది చాలా మంచిది. అరటిపండ్లు పొటాషియంతో నిండిన పండ్లు. పొటాషియం రక్తపోటును సరిచేయడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తినడం ద్వారా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండె సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది సంతోషం కలిగించే హార్మోన్ సెరోటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరచడం, ఒత్తిడిని తగ్గించడం, మంచి నిద్ర రావడానికి సహాయపడుతుంది. అరటిపండ్లు తీపిగా ఉన్నప్పటికీ.. తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని వల్ల ఎక్కువగా తినకుండా నియంత్రించవచ్చు. బరువు నిర్వహణకు ఇది ఒక మంచి చిరుతిండిగా పనిచేస్తుంది. పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉన్న అరటిపండ్లు ఎముకలకు బలం చేకూర్చుతాయి. కాల్షియం నష్టాన్ని తగ్గించి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. దీర్ఘకాలంలో ఎముకలు బలంగా ఉండేలా చేయడంలో ఇది సహాయపడుతుంది. అరటిపండ్లు విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి. విటమిన్ సి, బి6 అధికంగా ఉండే అరటిపండ్లు చర్మానికి తక్కువ వయసు కనిపించడంలో సహాయపడతాయి. చర్మానికి మెరుగైన ఆకృతిని, ప్రకాశాన్ని అందిస్తాయి.

## బ్రేక్ ఫాస్ట్ మానేస్తున్నారా..



ఏ కారణంతోనైనా అల్పాహారం తీసుకోవడం మానేసే వారు చాలా మందే ఉంటున్నారు. అందులో మీరు కూడా ఒకరైతే ఈ వార్త మీకోసమే. తాజా పరిశోధన ప్రకారం, అల్పాహారం మానేయడం వల్ల గుండెపోటు స్ట్రోక్ ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని ది టెలిగ్రాఫ్ నివేదించింది. ఈ పరిశోధనలో, అల్పాహారం మానేసే వారిలో గుండె జబ్బుల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ పరిస్థితిని ఆథెరోస్క్లెరోసిస్ అని పిలుస్తారు, ఇది రక్తం ఆక్సిజన్‌ను ముఖ్యమైన అవయవాలకు చేరకుండా అడ్డుకుంటుంది. ఈ అధ్యయనం రచయిత వాలెంటిన్ ప్రకారం.. నిత్యం అల్పాహారం మానేసే వ్యక్తులు సాధారణంగా అనారోగ్యకరమైన జీవనశైలిని కలిగి ఉంటారు.

ఈ అధ్యయనం ఈ చెడు అలవాటును మానగలిగితే గనుక గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చనే రుజువును చేస్తుంది. పరిశోధకులు గుండె జబ్బులు లేదా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి లేని పురుషులు స్త్రీల స్వచ్ఛంద సేవకులను పరిశీలించారు. పాల్గొనేవారి సాధారణ ఆహారాన్ని అంచనా వేయడానికి కంప్యూటరీకరించిన ప్రశ్నాపత్రాన్ని ఉపయోగించారు మరియు అల్పాహారం నమూనాలను ఉదయం తీసుకున్న మొత్తం రోజువారీ శక్తి శాతం ఆధారంగా నిర్ణయించారు. ఉదయం 5 శాతం కంటే తక్కువ శక్తిని తీసుకునేవారు (అల్పాహారం మానేసి కేవలం కాఫీ, జ్యూస్ లేదా ఇతర ఆల్కహాల్ రహిత పానీయాలు తీసుకునేవారు)బీ 20 శాతం కంటే ఎక్కువ శక్తిని తీసుకునేవారు (అల్పాహారం తీసుకునేవారు)బీ 5 నుండి 20 శాతం మధ్య తీసుకునేవారు (తక్కువ శక్తి అల్పాహారం తీసుకునేవారు).

ఇందులో పాల్గొన్న 4,052 మందిలో, 2.9 శాతం మంది అల్పాహారం మానేశారు, 69.4 శాతం మంది తక్కువ శక్తి అల్పాహారం తీసుకునేవారు, 27.7 శాతం మంది అల్పాహారం తీసుకునేవారు ఉన్నారు. అల్పాహారం మానేసిన పాల్గొనేవారిలో అథెరోస్క్లెరోసిస్ ఎక్కువగా కనిపించింది. తక్కువ శక్తి అల్పాహారం తీసుకునేవారిలో కూడా అల్పాహారం తీసుకునేవారితో పోలిస్తే ఇది ఎక్కువగా ఉంది. అదనంగా, అల్పాహారం మానేసిన వారిలో తక్కువ ఎనర్జీనిచ్చే అల్పాహారం తీసుకునేవారిలో కార్డియోమెటబాలిక్ ప్రమాద సూచికలు అల్పాహారం తీసుకునేవారితో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి.

## రోజుకో ఆరెంజ్ తింటే నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..

టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మచ్చ లేని, ప్రకాశవంతమైన చర్మాన్ని కోరుకునేవారికి నారింజ ఒక గొప్ప ఎంపిక అవుతుంది. నారింజలోని యాంటీ ఆక్సిడెంట్లు, కొల్లాజెన్ బూస్టింగ్ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, ముడతల నుండి రక్షించడంలో సహాయపడతాయి. అంతే కాకుండా గ్లోయింగ్ స్కిన్ కోసం చాలా మేలు చేస్తాయి. నారింజ అనేది విటమిన్ సి కి పవర్‌హౌస్.. ఇది మీ శరీరం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ ఒక ఆరెంజ్ తినడం వల్ల జలుబు, ఇన్ఫెక్షన్ల నుండి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు నారింజ తినడం వల్ల అద్భుత లాభాలు ఉంటాయి. నారింజ పండ్లు ఫైబర్ గొప్ప మూలం. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. తరచుగా నారింజ తినడం వల్ల అద్భుతమైన లాభాలు ఉంటాయి. జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడే వారు నారింజ తినడం వల్ల అనేక మంచి ఫలితం ఉంటుంది. అంతేకాదు.. రెగ్యులర్‌గా ఆరెంజ్ తింటే మెదడు ఆరోగ్యం కూడా బాగుంటుంది. నారింజలో ఉండే పొటాషియం, ఫ్లేవనాయిడ్లు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతాయి. అంతే కాకుండా ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. గుండె జబ్బులు ఉన్నవారు దీన్ని తప్పకుండా తినాలి. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కంటెంట్ నారింజలో ఉంటాయి. అందుకే నారింజ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావనను కలిగిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును కూడా తగ్గిస్తుంది. బరువును కూడా అదుపులో ఉంచుతుంది. ఆరెంజ్ తీసుకోవడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా ముఖంపై కనిపించవు. నారింజ పండు మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. అంతే కాకుండా ఇది రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. మచ్చ లేని, ప్రకాశవంతమైన చర్మాన్ని కోరుకునేవారికి నారింజ ఒక గొప్ప ఎంపిక అవుతుంది. నారింజలోని యాంటీ ఆక్సిడెంట్లు, కొల్లాజెన్ బూస్టింగ్ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, ముడతల నుండి రక్షించడంలో సహాయపడతాయి. అంతే కాకుండా గ్లోయింగ్ స్కిన్ కోసం చాలా మేలు చేస్తాయి.

# సినిమా



## వేసవిలో ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమైన హెూల్‌సమ్ ఎంటర్‌టైనర్ "ఒక బృందావనం"

కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే "ఒక బృందావనం". నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ " అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ప్రమోషన్స్‌ను కూడా మొదలుపెట్టి మీ ముందుకు ట్రైలర్‌ను తీసుకవస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగ్గె శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి మరియు కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.

## వెంకటేశ్ సరసన ఐశ్వర్య రాయ్?

తెలుగు చిత్రపరిశ్రమలో విక్టరీ వెంకటేశ్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. మాస్ యాక్షన్ అయినా.. అందమైన ప్రేమకథ అయిన అద్భుతమైన నటనతో అడియన్స్ హృదయాలు దోచేస్తుంటాడు వెంకీ. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పటివరకు వెంకటేశ్ నటించిన సూపర్ హిట్ చిత్రాల్లో ప్రేమించుకుందాం రా ఒకటి. డైరెక్టర్ జయంత్ సి.పరాన్జీ దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టైంది. ఇందులో వెంకీ జోడిగా అంజలా ఝవేరి నటించిన సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు, ప్రతినాయకుడిగా జయప్రకాష్ రెడ్డి నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాలో అంజలా ఝవేరి కంటే ముందు మరో హీరోయిన్ ను అనుకున్నారట. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ ఐశ్వర్య రాయ్. అంతకుముందే ఫ్యామిలీ ఫ్రెండ్స్ ద్వారా ఐశ్వర్యతో జయంత్ కు పరిచయం ఉంది. దీంతో ఆమెను ఈ సినిమాలోకి తీసుకోవాలని అనుకున్నారట. ఇక ఇదే విషయాన్ని మూవీ టీంకు చెబితే వాళ్లు నో చెప్పారట. ఎందుకంటే అప్పటికే ఆమె నటించిన రెండు మూడు సినిమాలు ఫ్లాప్ కావడంతో ఆమెకు ఐరెన్ లెగ్ అన్న ట్యాగ్ వచ్చింది. అందుకే ఆమెను కథానాయికగా తీసుకోలేదని సమాచారం. దీంతో ప్రేమించుకుందాం రా సినిమాలో ఐశ్వర్య రాయ్ స్థానంలోకి అంజలా ఝవేరిని తీసుకుంది చిత్రయూనిట్. ఇదిలా ఉంటే..హిందీలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది ఐశ్వర్య రాయ్. ఆమె నటించిన చిత్రాన్ని సూపర్ హిట్ కావడంతో టాప్ హీరోయిన్ అయిపోయారు. ఆ తర్వాత నాగార్జున, జయంత్ కాంబోలో వచ్చిన రావోయి చందమామ సినిమాలో మాత్రం ఐశ్వర్య రాయ్ స్పెషల్ సాంగ్ చేశారు. ఐశ్వర్య తెలుగులో నటించిన ఏకైక సినిమా రావోయి చందమామ.






## ప్రదీప్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్ చూశారా?

తెలుగులో కొన్నేళ్ల పాటు పాపులర్ యాంకర్ గా కొనసాగిన ప్రదీప్ మాచిరాజు.. 30 రోజుల్లో ప్రేమించడం ఎలా? అనే సినిమాలో గతంలో హీరోగానూ నటించాడు. కానీ హిట్ కొట్టలేకపోయాడు. ఇప్పుడు యాంకరింగ్ ని పక్కనబెట్టి మరో మూవీలో హీరోగా నటించాడు. అదే 'అక్కడ అమ్మాయి ఇక్కడ అ?బ్బాయి'. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ బట్టి చూస్తుంటే సివిల్ ఇంజినీరింగ్ చేసిన ఓ కుర్రాడు.. ఊహించని విధంగ ఓ పల్లెటూరికి వెళ్తాడు. ఆ ఊరిలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నాడు? ఇందులో హీరోయిన్ పాత్రేంటి? అనేది మిగతా స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ లో కామెడీ పర్లేదనేలానే ఉంది. ఏ?ప్రిల్ 11న సినిమాను థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రదీప్ సరసన దీపిక పిల్లి హీరోయిన్ కాగా.. నితిన్-భరత్ దర్శకులుగా పరిచయమవుతున్నారు. మరి ఈ సారైనా ప్రదీప్ హిట్ కొడతాడేమో చూడాలి?

## ఆ స్టార్ హీరోయిన్‌తో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్‌లో రెబల్ స్టార్ పెళ్లి గురించి చర్చ ఇప్పటి నుంచి మొదలైంది కాదు. గత పదేళ్లుగా ఏదో ఒక సందర్భంలో ప్రభాస్ పెళ్లి ముచ్చట వినిపిస్తూనే ఉంటుంది. అలా మరోసారి ఇటీవలే ప్రభాస్ పెళ్లి లొల్లి మొదలైంది. ఓ ప్రముఖ వ్యాపారవేత్త కూతురిని ఆయన పెళ్లాడబోతున్నారని టాక్ వచ్చింది. కానీ ఈ విషయంపై ఆరా తీస్కే అదంతా ఒట్టి పుకారే తేలిపోయింది. ఈ విషయంపై ఆయన టీమ్ సైతం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలేనని కొట్టిపారేసింది. ఇక ప్రభాస్ అన్న పెళ్లి ముచ్చట వచ్చినప్పుడల్లా ఆ స్టార్ హీరోయిన్ పేరు కూడా వినిపిస్తుంది. ఎందుకంటే వీరిద్దరు జంటగా పలు సూపర్ హిట్ మూవీల్లో నటించారు. ఆమె మరెవరో కాదు.. టాలీవుడ్ అభిమానులు స్వీటీ అని పిలుచుకునే అనుష్క శెట్టి. వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే చూడాలని ఎంతోమంది సినీ ప్రియులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీ ఇదేది అంత ఈజీగా అయ్యే పనిలా మాత్రం కనిపించడం లేదు. అందుకే ఓ నెటిజన్ వినూత్న ఆలోచనతో ఓ వీడియోను రూపొందించాడు. అది చూస్తే ఈ జంట ఇంత చూడముచ్చటగా ఉన్నారా? అంటూ కామెంట్స్ చేయకుండా ఉండలేరు. అంతలా ఎడిట్ చేసిన ఓ నెటిజన్ ఆ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. ఇంతకీ ఆ వీడియో ఏంటో చూసేద్దాం పదండి. నెటిజన్ ఎడిట్ చేసిన ఫోటోలతో ప్రభాస్- అనుష్క శెట్టికి పెళ్లైనట్లు ఊహించుకుని ఓ వీడియోను రూపొందించాడు. పెళ్లి మాత్రమే కాదు.. ఈ జంటకు పిల్లలు పుడితే ఎలా ఉంటారో కూడా ఊహించి మరీ ఫోటోలు ఎడిట్ చేసిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. అలా ఎడిట్ చేసిన ఫోటోలు చూస్తే ప్రభాస్- అనుష్క జోడీ టాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆ ఫోటోలు మీరు కూడా చూసి ఊహల్లో విహరించండి.






## ఫకీర్ బాబాగా మారిన సిద్ధు జొన్నలగొడ్డ..

### హైప్ పెంచేస్తున్న జాక్ రంజాన్ స్పెషల్ లుక్

డీజే టిల్లుతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ . ఈ క్రేజీ యాక్టర్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టగా.. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ జాక్ SVCC 37 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా రోజుల తర్వాత రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. సిద్ధు జొన్నలగడ్డ ఈ సారి ఫకీర్ బాబా అవతారమెత్తి.. తనదైన స్టైల్ గెటప్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. జాక్.. ఇది కేవలం ఒక పేరు కాదు.. ఇది ఒక వైబ్.. ఇంకా ఛేదించాల్సిన మిస్టరీ.. జాక్ టీం నుంచి అందరికీ ఈద్ ముబారక్ అంటూ షేర్ చేసిన లుక్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఇప్పటికే షేర్ చేసిన జాక్ టైటిల్ లుక్ పోస్టర్‌లో సిద్ధు గన్స్ పట్టుకుని ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ మరోవైపు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమాలో కూడా నటిస్తున్నాడని తెలిసిందే. దీంతోపాటు టిల్లు 3 కూడా లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించి నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి

పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ



ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల మందితో.. రజతోత్సవ సభ

ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహా సభను నిర్వహిస్తామని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులకే బీఆర్ఎస్ బాస్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం.. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**154 ఎకరాల్లో సభా ప్రాంగణం**

తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్గా ఉండే.. ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత. కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు. ఇందులో 154 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ ప్రాంగణం ఉండనుంది. అంతేకాదు పార్కింగ్ కోసం ఏకంగా 1,059 ఎకరాలు కేటాయించనున్నారు. 50 వేల వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర



సాధన ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రంలోని సెంటిమెంట్గా ఉంటున్న వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో వరంగల్లో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఈనెల 7న నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎలుకతుర్తిలో సభా స్థలాన్ని పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సభా వేదిక కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను కేసీఆర్ ఎండగట్టనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణుల్లో కొండంత ఆత్మవిశ్వాసం నింపనున్నారు గులాబీ బాస్.

# సన్నబియ్యంపై క్రెడిట్ వార్

హైదరాబాద్ : తెలంగాణలో పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంపై రాజకీయ వివాదం రేగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా హుజూర్నగర్లో ప్రారంభించారు. 'పేదలు కూడా శ్రీమంతుల్లా సన్న బియ్యం తినాలనే ఆలోచనతో ఈ పథకం తెచ్చామని' ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రేషన్ షాపుల విధానం, బియ్యం సరఫరా పథకాలు మొదలయ్యాయని, గతంలో సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి) రూ.90 పైసలకే కిలో బియ్యం ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీన్ని కొనసాగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హుజూర్నగర్లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్.. శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ కంటే ముందు కాంగ్రెస్ సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి పేదలకు రూపాయి 90 పైసలకే కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించారన్నారు సీఎం రేవంత్. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ఈ పథకాన్ని కొనసాగించారని తెలిపారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం తెచ్చామని సీఎం రేవంత్ తెలిపారు. సోనియాగాంధీ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారని కామెంట్ చేశారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన



సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు భరిస్తోంది కేంద్రమే అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఒక్కో కిలోకు రూ.40లు కేంద్రం చెల్లిస్తోందన్నారు. సన్న బియ్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం 10 మాత్రమేనన్నారు. రేషన్ షాపుల్లో కనీసం మోదీ ఫోటో కూడా పెట్టడం లేదన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది.. రాష్ట్రం ఎంత ఇస్తోందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.పేదలకు బియ్యం పంపిణీ సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయని కాంగ్రెస్ చెబుతుంటే.. ఈ పథకం అమలు కోసం కేంద్రమే ఎక్కువ ఖర్చు చేస్తోందని బీజేపీ అప్పుడే కౌంటర్ ఇవ్వడం స్టార్ట్ చేసింది. దీంతో రాబోయే రోజుల్లో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మరింతగా మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉందనే చర్చ మొదలైంది.సోనియా గాంధీఆహార భద్రతా చట్టం కోసం చేసిన కృషిని కూడా ఆయన కొనియాడారు.అయితే, ఈ పథకం క్రెడిట్ను కాంగ్రెస్ తీసుకోవాలని చూస్తుండగా, బీజేపీ దీనికి కౌంటర్ ఇచ్చింది. కేంద్రమంత్రి బండి సంజయ్ 'సన్న బియ్యం పథకంలో ఎక్కువ ఖర్చు కేంద్రమే భరిస్తోంది. కిలోకు రూ.40 కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర భారం కేవలం రూ.10 మాత్రమే' అని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో ప్రధాని మోదీఫోటో కూడా పెట్టడం లేదని, పేదల కోసం కేంద్రం చేస్తున్న ఖర్చును ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ వాదనతో బీజేపీ పథకంలో తమ వాటా ఎక్కువగా ఉందని నొక్కి చెబుతోంది. కాంగ్రెస్ మాత్రం, బియ్యం పంపిణీ నుంచి సన్న బియ్యం వరకు అన్ని పథకాలు తమ హయాంలోనే మొదలయ్యాయని, పేదల ఆకలి తీర్చడం తమ లక్ష్యమని చెబుతోంది. దీంతో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ వివాదం మరింత రాజకీయ రంగు పులుముకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.మంగళవారం నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. వానాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన ప్రభుత్వం, అందులో సగం బియ్యాన్ని జిల్లా గోదాములకు తరలించింది. ఏప్రిల్ కోటా కోసం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరఫరా ఇప్పటికే మొదలైంది.

## ఇంకా ఉంది...

-మొదటిపేజీ తరువాయి

గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా క్వాలిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ కాదు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట.ఇలా నేతలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద రుద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని డైలమాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా వర్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే అవకాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట.నిజానికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాతవర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం.మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్.

ఇక మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారధిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో క్రైమ్..

## కలకలం రేపిన గ్యాంగ్ వార్

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు, పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు బిమారడంలేదు. తాజాగా తెలంగాణ లోని వికారాబాద్ జిల్లా పరిగిలో గ్యాంగ్ వార్ కలకలం రేపింది. పోలీసు స్టేషన్కు కూత వేటు దూరంలో యువకులు రచ్చ రచ్చ చేశారు. ఓ ఛాయ్ హోటల్లో ఒకరిపై ఒకరు కూల్ డ్రింక్స్ బాటిళ్లు విసురుకున్నారు. బూతులతో తిట్టుకుంటూ పెద్దగా అరుస్తూ గోల గోల చేశారు. యువకుల హంగామాతో చుట్టుపక్కల కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. వారి మధ్య గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఓ గొడవ గురించి మాట్లాడుకునేందుకు హోటల్ వద్దకు వెళ్ళి రచ్చ రచ్చ చేశారు. మాట్లాడేందుకు పిలిచి తమపై దాడి చేశారని ఓ వర్గానికి చెందిన యువకులు ఆరోపించారు. పోలీసులు కూడా వారికే సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. యువకుల వీరంగమంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మరో ఘటన ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా, కమలాపురం పట్టణంలో యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ముగ్గురు యువకులపై సల్మాన్ అనే యువకుడు కత్తితో దాడి చేసాడు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మోటర్ బైక్ స్పీడ్గా నడుపు తున్నాడని సల్మాన్ను సోహెల్, రియాజ్, షా బాజ్లు మందలించారు. తనకే నీతులు చెబుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సల్మాన్ కత్తితో వారిపై దాడి చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హెచ్సీయూ భూముల వివాదం..

## మంత్రులతో సీఎం రేవంత్ అత్యవసర భేటీ

-మొదటిపేజీ తరువాయి

రద్దు చేసింది. ఈ రద్దుపై ఐఎంజీ కోర్టును ఆశ్రయించింది. 21 ఏళ్ల పాటు జరిగిన న్యాయపోరాటం త ర్వాత ఆ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ భూములను ప్రభుత్వం టీజీఐఐసీకు కేటాయించింది. ఆ భూ ములను అభివృద్ధి చేసి పరిశ్రమలకు విక్రయించాల ని టీజీఐఐసీ నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఆ భూములు హెచ్సీయూవి అంటూ విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో వివాదం మొదలైంది.

## తెలంగాణ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాలు అందరికీ తెలిసిందే. ఓయూ కేంద్రంగా ఏళ్లతరబడి విద్యార్దులు చేసిన నిరసనలు ,ఆందోళనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఘటనలు తెలిసిందే. అంతెందుకు తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటూ అప్పట్లో చేసిన ప్రకటనతో ఓయూ ఒక్కసారిగా భగ్గుమంది. ఆ మంటలు ఏకంగా కేంద్ర నిర్ణయాన్ని పునరాలోలించే పరిస్దితికి తీసుకెళ్లింది. తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని పరిస్దితికి తీసుకొచ్చింది ఓయూలోని ఆందోళనలు, నిరసనలు అంతలా చరిత్ర సృష్టించాయి. విద్యార్ధి ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఓయూలో ఇప్పడు నిరసనలు,ఆందోళనలు చేయొద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడంపై ఇప్పటికే విద్యార్ది సంఘాలు భగ్గుమంటూ, ప్రతీ రోజూ నిరసనలు చేస్తుంటే.. తాజాగా మావోయిస్టు పార్టీ తీవ్రంగా స్పందించింది. ఓయూలో నిర్భంద ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. పాలకుల విధానాల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈరోజు విడుదల చేసిన లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది.నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించింది మావోయిస్టు పార్టీ. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేధాజ్ఞలు విధించారని ఆరోపించింది. ఓయూలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తు ను నాశనం చేస్తాయని పేర్కొంది.విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పోరెట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.